నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
గురువారం | 05 సెప్టెంబరు 2024 | పేజీలు 8

# నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటాం


2లో

మొక్కజొన్న పంటలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

- నీటమునిగిన మొక్కజొన్న పంటలను పరిశీలించిన జిల్లా కలెక్టర్
- నివేదికలు తయారు చేసి పంపించాలని అధికారులకు ఆదేశం
- పంటనష్టం పై టీడీపీ నాయకులు,రైతులతో చర్చించిన జిల్లా కలెక్టర్

# సభ్యత్వ నమోదుతోనే
# పార్టీ బలోపేతం

- కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- ప్రతి ఒక్కరూ దేశం పట్ల రుణపడి ఉండాలి
- జిల్లాలో బీజేపీ బలోపేతం కోసం కృషి చేయాలి
- భవిష్యత్తులో వరదలు సంభవించినప్పుడు ప్రభుత్వాలు ముందస్తు చర్యలు తీసుకోవాలి
- మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ.వెంకటేష్ ,ఆదోని ఎమ్మెల్యే పార్థసారధి వాల్మీకి
- జిల్లాలో బీజేపీ సభ్యత్వ కార్యక్రమం ప్రారంభం

**కర్నూలు, మేజర్న్యూస్‌ప్రతినిధి:** రాజకీయ పార్టీల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం అన్నది ముఖ్య ఘట్టమని, భారతీయ జనతా పార్టీ సభ్యత్వనమోదు కార్యక్రమం దేశవ్యాప్తంగా ప్రారంభమైందని, ప్రతి కార్యకర్త సభ్యత్వ నమోదులో పాలుపంచుకొని పార్టీ బలోపేతం కోసంకృషి చేయాలని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్, మిగతా 2లో



మాట్లాడుతున్న రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్

# మల్లన్న సాక్షిగా..
# కరుణించిన కృష్ణమ్మ..!

- గత రెండేళ్ల తర్వాత శ్రీశైలం డ్యామ్ గేట్ల ఎత్తివేత
- ఈ ఏడాది రెండు సార్లు గేట్లెత్తి నాగార్జున సాగర్కు నీటి విడుదల
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతాంగం
- జూరాల,సుంకేసుల,హంద్రీ నుంచి 929.99 టీఎంసీల వరద చేరిక
- శ్రీశైల జలాశయం నుంచి 745.30 టీఎంసీల నీరు విడుదల
- ఏపీ కుడిగట్టు విద్యుత్ కేంద్రంలో 511.95 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి
- తెలంగాణ ఎడమ గట్టు విద్యుత్ కేంద్రంలో 707.52 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** గత రెండేళ్ల తర్వాత శ్రీశైల మల్లన్న సాక్షిగా కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతూ నాగార్జునుడీ చెంతకు పరుగులెట్టింది. భారీ వర్షాల కారణంగా దేశవ్యాప్తంగా జలాశయాలని పొంగిపొర్లాయి. దీంతో శ్రీశైలం జలాశయానికి వరద పోటెత్తింది. రెండేళ్ల క్రితం జలాశయం కనీసం పూర్తి స్థాయి నీటిమట్టానికి కూడా చేరుకోలేదు. కాగా ఈ ఏడాది రెండుసార్లు శ్రీశైలం డ్యాం రేడియల్ క్రస్ట్ గేట్లను ఎత్తి జల వనరుల శాఖ అధికారులు నాగార్జునసాగర్కు నీటిని విడుదల చేపట్టారు. శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి 885 అడుగులు చేరుకొని డ్యాం గేట్లు ఎత్తటంతో రైతాంగం హర్షం వ్యక్తం చేసింది. మొదటిసారి జులై 29న గేట్లు ఎత్తారు. 15 రోజుల పాటు రేడియల్ క్రస్టు పైకెత్తి స్పిల్ వే ద్వారా 363.43 టీఎంసీల నీటిని దిగువకు( నాగార్జునసాగరు) విడుదల చేశారు. రెండోసారి ఆగస్టు 28న రేడియల్ క్రస్ట్ గేట్లను పైకెత్తారు. 10 గేట్ల ద్వారా 162.42 టీఎంసీలు దిగువకు విడుదల చేశారు. శ్రీశైల జలాశయానికి జూరాల ప్రాజెక్టు నుండి 723.24 టీఎంసీలు, సుంకేసుల నుంచి 205.79 టీఎంసీలు, హంద్రీ ద్వారా మిగతా 2లో



## నష్టపోయిన రైతులను
# ఆదుకుంటాం

- జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష



పంటలను పరిశీలిస్తున్న కలెక్టర్

**తుగ్గలి, మేజర్న్యూస్:** తుగ్గలి మండలంలో అధిక వర్షాల వల్ల దెబ్బతిన్న పంటల వివరాలను, నష్టపోయిన రైతుల వివరాలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష అధికారులను ఆదేశించారు. బుధవారం మండలంలోని మిగతా 2లో

# ఉపాధ్యాయులు నవ సమాజ నిర్మాతలు

- నేడు ఉపాధ్యాయ దినోత్సవం



డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** భారతీయ సంప్రదాయంలో తల్లిదండ్రుల తర్వాత అత్యంత పూజనీయంగా భావించే వ్యక్తి గురువు. 'ఆచార్యదేవోభవ' అంటూ విద్యాబుద్ధులు నేర్పిన గురువులను కీర్తిస్తాం. నిజం చెప్పుకోవాలంటే.. మన తల్లిదండ్రుల కంటే గురువులకే మన గురించి ఎక్కువ తెలుసు అనడంలో ఎలాంటి సందేహం లేదు. మన తెలివి తేటలు, ఆలోచనల గురించి గురువులకే పూర్తిగా తెలుస్తుంది. చదువు మీద శ్రద్ధ తగ్గినట్టనిపించినా.. మనసు పక్కదారి పట్టినట్టు గుర్తించినా దండిస్తారు. సరైన దారిలో నడిపిస్తారు. అందుకే గురువును మించిన దైవం లేదంటారు. గౌరవనీయమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ ఎంతో మంది జీవితాలను తీర్చిదిద్దుతోన్న గురువులను గౌరవించేందుకే మనం మిగతా 2లో

# వరద నీటిని వృధా చేయొద్దు..

- శ్రీశైలంలో 854 అడుగులకు నీరు చేరిన ఎందుకు నిర్లక్ష్యం వహించారు..
- హంద్రీనీవా, పోతిరెడ్డిపాడు అధికారుల పై జడ్పీ  చైర్మెన్ ఆగ్రహం
- విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం వీడండి..
- గ్రామీణ రోడ్లు దుర్భరంగా ఉన్నాయి వెంటనే వేయండి..పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత
- ప్రభుత్వ ఆసుపత్రి ఎమర్జెన్సీలో బెడ్లు లేవు, శుభ్రత లేదు.. ఏమ్మెల్యే బొగ్గుల



# సభ్యత్వ నమోదుతోనే పార్టీ బలపేతం

(మొదటి పేజి తరువాయి)

ఆదోని ఎమ్మెల్యే పార్ధసారధి వాల్మీకిలు పిలుపునిచ్చారు. బుధవారం నగరంలోని హోటల్ మౌర్య ఇన్‌లోని పరిణయ ఫంక్షన్ హాల్‌లో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయ పార్టీ ఎదగాలంటే సభ్యత్వ నమోదు పెరగాలన్నారు. ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తలు కలిగిన రెండవ పార్టీ బీజేపీ అని, ఇందుకు కారణం పార్టీ సైద్ధాంతిక పునాది, పటిష్టమైన నాయకత్వమని పేర్కొన్నారు. కార్యకర్తలు కేంద్రం, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పేదల కోసం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. మన ప్రాంతంలో పార్టీ బలపడాలంటే సభ్యత్వ నమోదు పెంచాలని, చురుకైన కార్యకర్తలను తయారు చేసుకోవాలన్నారు. బీజేపీ పార్టీ అంటే మత పార్టీ అంటే చాలామంది ప్రచారం చేస్తుంటారని కానీ మైనార్టీలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చే పార్టీ బీజేపీ అన్నారు. ఈ దేశంలో పుట్టిన ప్రతి ఒక్కరూ దేశం పట్ల రుణపడి ఉండాలని, కొంతమంది వ్యక్తులు ఈ దేశంలో పుట్టి చైనా, పాకిస్తాన్‌లను పొగుడుతుంటారని, ఇలాంటి వ్యక్తులు ఉండటం మన దేశానికి పట్టిన కర్మ అన్నారు. విజయవాడ నగరం వరదలతో అల్లాడుతుందని, వరద బాధితులను రక్షించడానికి కూటమి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందన్నారు. వరద ముంపు ప్రాంతాల్లో ఎటువంటి విషజ్వరాలు, అంటురోగాలు రాకుండా సత్వర చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. వరద ప్రాంతాల్లో పనిచేసిన అధికారుల అనుభావాలను, సేవలను వినియోగించుకోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పారిశుధ్య కార్మికులను ముంపు ప్రాంతాలకు తరలించి పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. భవిష్యత్తులో వరదలు సంభవించినప్పుడు ఎటువంటి నష్టం జరుగుకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం బీజేపీ మైనార్టీ నాయకులు హవిలాన్‌బాబు సభ్యత్వ నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కునిగిరి నీలకంఠ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోలంకి రామస్వామి, నగరూరు రాఘవేంద్ర, అధికార ప్రతినిధి వినూషారెడ్డి, జిల్లా ఇన్‌చార్జి విట్టా రమేష్, అసెంబ్లీ ఇన్‌చార్జి సూర్యప్రకాష్, జిల్లా నాయకులు చంద్ర, కోటియాదవ్, మురళినాయుడు, సాయిప్రదీప్, మహిళా మోర్చా నాయకురాలు గొందిపర్ల మాలతి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటాం


అధికారులను వివరాలు అడిగి తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** భారీ వర్షాల వల్ల నష్టపోయిన రైతుల జాబితాను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి ప్రతి రైతుకు నష్టపరిహారం అందించి ఆదుకుంటామని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అన్నారు. బుధవారం మండలంలోని కొత్తరామాపురం, నల్లకాల్వ, కరివేన గ్రామాల్లో భారీ వర్షాల వల్ల నష్టపోయిన మొక్కజొన్న పంటలను జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆత్మకూరు డివిజన్ పరిధిలో అధిక వర్షాల వల్ల నష్టపోయిన మొక్కజొన్న పంటలను పరిశీలించేందుకు రావడం జరిగిందన్నారు. 40శాతం నష్టపోయిన మొక్కజొన్న పంటలకు కూడా ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందేలా చూస్తామని అన్నారు. మొక్కజొన్న పంటలను చూస్తే బాధేస్తుందని, నోటికాడికి వచ్చిన పంటలు వర్షాల వల్ల నష్టపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నామని రైతులు తమ గోడును విన్నవించుకున్నారని అన్నారు. ఆత్మకూరు డివిజన్‌లో మొక్కజొన్న పంటలు సాగు చేసి వర్షాల వల్ల నష్టపోయిన రైతుల జాబితాను తయారు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించడం జరిగిందన్నారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి నష్టపోయిన మొక్కజొన్న రైతులను ఆదుకుంటామని అన్నారు. మొక్కజొన్న పంటలను ఎన్ని ఎకరాల్లో సాగు చేశారు, ఎన్ని ఎకరాల్లో నష్టం వాటిల్లింది, ఎంతశాతం దెబ్బతిన్నాయి అనే వివరాలను వ్యవసాయ శాఖ ఎడిఎ ఆంజనేయ, ఏఓ విష్ణువర్ధన్ రెడ్డిలను అడిగి తెలుసుకున్నారు. టిడిపి మండల అధ్యక్షులు శివప్రసాద్ రెడ్డి, టిడిపి నాయకులు కొండలరావు, దినకరణ్, రైతు సంఘం నాయకులు బైరాపురం మహబూబ్ బాష, రైతులతో మాట్లా డారు. కలెక్టర్ వెంట తహశీల్దార్ రత్నరాధిక, వ్యవసాయ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, టిడిపి నాయకులు, ఆయా గ్రామాల రైతులు ఉన్నారు.

## నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

(మొదటి పేజి తరువాయి)

పగిడిరాయి గ్రామంలో అధిక వర్షాలతో దెబ్బతిన్న పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు రైతులు జరిగిన నష్టాన్ని రైతులకు వివరించారు. కలెక్టర్‌క్షేత్రస్థాయికి వెళ్లి దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. పంట వివరాలను సేకరించి ప్రభుత్వానికి పంపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎర్రనాగప్ప, సర్పంచులు ఓబులేసు, సౌజన్య, ట్రైనీ కలెక్టర్ కళ్యాణి, ఆర్డీవో రామలక్ష్మి, డీపీవో నాగరాజునాయుడు, జేడీఏ వరలక్ష్మి, తహసీల్దార్‌నాగరాజు, ఎంపీడీవో సావిత్రి, వ్యవసాయాధికారి పవన్ పాల్గొన్నారు.

# మల్లన్న సాక్షిగా..కరుణించిన కృష్ణమ్మ..!

(మొదటి పేజి తరువాయి)

0.96 టీఎంసీల వరద మీరొచ్చి చేరింది.మొత్తంగా కృష్ణానది పరివాహక ప్రాంతాల నుండి శ్రీశైలం డ్యాంకు 929.99 వరద చేరింది.శ్రీశైల జలాశయం నుండి కుడిగట్టు జల విద్యుత్ కేంద్రానికి 86.040 టీఎంసీలు,ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రానికి 133.31 టిఎంసిలు,పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ కు 83.16 టీఎంసీలు, హెచ్ఎన్ఎస్ఎస్ కు 3.44 టీఎంసీలు,మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి 9.78 టీఎంసీలు,డ్యాం గేట్ల ద్వారా 525.95 టీఎంసీలు మొత్తంగా 745.30 టీఎంసీల నీటిని విడుదల చేశారు.అలాగే ఆంధ్ర పరిధిలోని కుడిగట్టు జల విద్యుత్ కేంద్రంలో 511.95 మిలియన్ యూనిట్లు,తెలంగాణ రాష్ట్ర పరిధిలోని ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రంలో 707.25 మిలియన్ యూనిట్ల విద్యుత్తును ఉత్పత్తి చేశారు.ఈ ఏడాది వనరుల శాఖ అధికారులు గేట్ల నిర్వాహణలో వస్తున్న వరద ఆధారంగా పకడ్బందీగా విధులు నిర్వర్తించారు.డ్యాం రెండు, మూడు నంబర్ గేట్లలో సాంకేతిక సమస్య తలెత్తిన తక్షణమే గుర్తించి సమస్యను పరిష్కరించి గేట్ల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టారు.

# సబ్సిడీతో సోలార్ రూఫ్‌టాప్‌ల ఏర్పాటు

**– జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష**


మాట్లాడుతున్న కలెక్టర్ పి.రంజిత్‌బాష

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం కింద గృహ వినియోగదారులకు సబ్సిడీతో సోలార్ రూఫ్ టాప్‌లను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష విజ్ఞప్తి చేశారు. బుధవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం అమలుపై సంబంధిత శాఖ అధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గృహ వినియోగదారులు తమ ఇళ్ల కప్పుపై సోలార్ రూఫ్ టాప్‌లను ఏర్పాట చేయడం వల్ల విద్యుత్ బిల్లును తగ్గించుకోవచ్చన్నారు. ఒక కిలో వాట్ సామర్థ్యం కలిగిన సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు వంద చదరపు అడుగుల స్థలం అవసరం అవుతుందన్నారు. ఈ యూనిట్ ద్వారా నెలకు 120యూనిఉట్ల ఉత్పత్తి అవుతుందన్నారు. ఇందుకోసం రూ.60వేల నుంచి రూ.70వేల వరకు ఖర్చవుతుందన్నా రు. దీనికి రూ.60వేల సబ్సిడీ వస్తుందన్నారు. ఎన్‌టీపీసీ ద్వారా ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ రూఫ్ టాప్‌ల ఏర్పాటుపై కూడా దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలో మోడల్ సోలార్ గ్రామాల ఏర్పాటు కూడా చర్యలు తీసుకోవాలన్నారు. వెల్దుర్తి, ఉల్చాల, పంచలింగాల, గార్గేయపుం, పర్ల, సి.బెళగల్ మలాలను మోడల్ సోలార్ గ్రామాలుగా ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలన్నారు. ఈ సమావేశంలో నెడ్ క్యాప్ డెవలప్‌మెంట్ అధికారి వీరేంద్రబాబు, విద్యుత్ శాఖ ఎస్ఈ ఉమాపతి, ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్ రామలింగేశ్వర్, ఎల్‌డీఎం రామచంద్రరావు, డీపీవో నాగరాజునాయుడు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు అభినందనలు:ఆప్టా

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జాతీయ ఉపాధ్యాయ దినోత్సవానికి సంబంధించి జిల్లా నుంచి ఎంపికైన 23మంది ఉపాధ్యాయులను ఆప్టా జిల్లా అధ్యక్షుడు మధుసూధన్, ప్రధాన కార్యదర్శి సేవాలాల్‌నాయక్ అభినందనలు తెలిపారు. ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించిన జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. మిగతా ఉపాధ్యాయులు వీరిని స్ఫూర్తిగా తీసుకొని విద్యాబోధన చేయాలన్నారు.

# ఉపాధ్యాయులు నవ సమాజ నిర్మాతలు

(మొదటి పేజి తరువాయి)

ఏటా ఉపాధ్యాయులదినోత్సవం జరుపుకుంటాం. విద్యాబుద్ధులు నేర్పించే గురువులను సత్కరిస్తూ వారి పట్ల గౌరవాన్ని చాటుతాం.అ,ఆల నుంచి గుణింతాల వరకు, అంకెలనుంచి లెక్కల వరకు,పిల్లల పాటలనుంచి చరిత్ర వరకు, ఆటల నుంచి సైన్స్ వరకు అన్నీ దండించైనా దగ్గరుండి నేర్పించేది ఉపాధ్యాయుడే ఉపాధ్యాయులు లేని జీవితం ఊహించలేనిది.వారి ప్రభావం అనునిత్యం మనపై కనిపిస్తూనే ఉంటుంది.వారు వెలిగించిన జ్ఞాన మనే దీపం ఎప్పుడూ మనకు దారి చూపుతూనే ఉంటుంది. దారి చూపే జ్ఞాన దేవత,తండ్రి తర్వాత మరో రోల్ మోడల్. విద్యార్థి కష్టం తనదిగా భావించే గొప్ప మనిషి,విద్యార్థిని పైకి తీసుకొచ్చేందుకు కష్టపడే వ్యక్తే ఉపాధ్యాయుడు. మనలోని శక్తిని గుర్తించేది.. సానబట్టేది, అందమైన భవిష్యత్తు దిశగా నడిపించేది ఉపాధ్యాయుడే. గురువు అనే నిచ్చెనతోనే మనం ఉన్నత స్థాయికి చేరుకుంటాం.మన రెండో రాష్ట్రపతి అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్?ను స్మరించుకుంటూ దేశంలో ప్రతీ సంవత్సరం సెప్టెంబర్ 5 రోజున 'ఉపాధ్యాయ దినోత్సవం'గా జరుపుకుంటున్నాం. 'భారతరత్న' డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఒక ఫిలాసఫర్, పండితుడు, రాజనీతిజ్ఞుడు కూడా. ఆయన 1962 నుంచి 1967 వరకు దేశానికి రాష్ట్రపతిగా సేవలు అందించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ రాష్ట్రపతి అయ్యాక ఉపాధ్యాయ వృత్తికి గౌరవ సూచకంగా ఆయన జన్మదిన వేడుకలను జరుపుకోవడానికి అనుమతించాలని ఆయన విద్యార్థులు, స్నేహితులు అభ్యర్థించారు. అప్పుడు ఆయన ఏమన్నారంటే.. తన పుట్టినరోజును కాకుండా.. ఉపాధ్యాయులందరినీ గౌరవించేలా 'ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవాలని సూచించారు. అప్పట్నించీ అదే అనవాయితీ కొనసాగుతూ వస్తోంది.


జె.కళ్యాణ్ కుమార్ రెడ్డి

**జె.కళ్యాణ్ కుమార్ రెడ్డి , డైరెక్టర్,ఎల్ కె ఆర్ గ్లోబల్ స్కూల్ నంద్యాల :** భారత సమాజంలో ఉపాధ్యాయులకు విశేష స్థానం ఉంది. తల్లిదండ్రుల తర్వాత గురువునే దైవంగా కొలిచే సంస్కృతి మనది. అందుకే గురు బ్రహ్మ గురు విష్ణు గురు దేవో మహేశ్వర.. గురు సాక్షాత్ పర బ్రహ్మ తస్మైశ్రీ గురువే నమః అని అంటారు. ఎందుకంటే.. తల్లిదండ్రులు పిల్లలకు జన్మనిస్తారు. గురువులు ఆ పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించి.. వారిని సన్మార్గంలో నడిపించి.. వారి పురోగతికి బాటలు పరుస్తారు.


ఎస్.కొండా రెడ్డి, ఎస్ డి ఆర్

**ఎస్.కొండా రెడ్డి, చైర్మెన్ ఎస్ డి ఆర్ వరల్డ్ స్కూల్ నంద్యాల :** రాజైనా, మంత్రైనా, ఇంజినీర్ అయినా, డాక్టర్ అయినా.. ఒక గురువుకు శిష్యుడే. పాఠాలు చెప్పే ఉపాధ్యాయుడిగా, ఆచార వ్యవహారాలు నేర్పించే ఆచార్యుడిగా తన జ్ఞానాన్ని మరొకరికి పంచి వారి జీవితాల్లో వెలుగులు నింపుతూ ఇతరుల అభ్యున్నతికి పాటుపడే ప్రతి ఒక్కరూ గురువులే. సదా సర్వదా పూజ్యనీయులే.


పి.షేక్షావళ్ రెడ్డి , గురురాజా స్కూల్

**పి.షేక్షావల్ రెడ్డి రెడ్డి, డైరెక్టర్, శ్రీ గురురాజ ఇంగ్లీష్ మీడియం స్కూల్,నంద్యాల :** ఆచార్య దేవోభవ.. అంటూ గురువుకు అగ్రపీఠం వేసినసంస్కృతి మనది. వ్యక్తి జీవిత వికాసానికి గురువే తొలి మార్గదర్శి.విద్యార్థి భవిష్యత్తును నిర్దేశించగల స్రష్ట. అతడి ఉన్నతిని అంచనా వేసి తీర్చిదిద్దగలద్రష్ట. అభివృద్ధి పథంలో నడిపించే చుక్కాని. విద్యార్థుల మస్తిష్కాలకుమెరుగులుదిద్ది..వారి సర్వతోముఖ వికాసానికి సానపెట్టేవారే ఉపాధ్యాయులు.


ఎస్.సుధాకర్ శ్రీ శాంతినికేతన్ స్కూల్

**ఎస్.సుధాకర్ ,చైర్మెన్ శ్రీ శాంతినికేతన్ విద్యా సంస్థలు, నంద్యాల :** రైతు, జవాన్ తర్వాత దేశానికి నిజమైన సేవ చేసేది ఉపాధ్యాయులే. ఎందుకంటే భావి భారత పౌరులను తీర్చిదిద్దేది.. దేశాన్ని అభివృద్ధి బాట పట్టించేది వారే.గురువు విద్యతో పాటు విచక్షణ కూడా నేర్పిస్తాడు. ఆ విచక్షణే మనల్ని మంచి వైపు నడిపిస్తుంది. ఉపాధ్యాయుడు తన శిష్యులందరూ జ్ఞానవంతుల య్యేలా శ్రమించడంతో పాటు.. వారికేదైనా సమస్య వస్తే.. వారి వెన్నుతట్టి ముందుకు నడిపిస్తారు. మనమేంటో మనకే తెలియని క్షణంలోనూ మన భవిష్యత్తును అంచనా వేయగలిగే శక్తి ఒక్క ఉపాధ్యాయుడికి మాత్రమే ఉంది.

# మోటారుసైకిళ్ళ దొంగను పట్టుకున్న మంత్రాలయం సీఐ, ఎస్సైలు

– సీఐ, ఎస్సైలను అభినందించిన ఎమ్మిగనూరు డిఎస్పీ శ్రీనివాసాచార్


మోటారు సైకిళ్ళతోపాటు దొంగను పట్టుకొన్న మంత్రాలయం సీఐ , ఎస్సై

**మంత్రాలయంమేజర్‌న్యూస్‌:** కర్నూలు జిల్లా ఎస్పీ బిందుమాధవ్ ఆదేశాలతో మంత్రాలయం సీఐ రామాంజులు, ఎస్సై పరమేష్‌నాయక్ లు బుధవారం సాయంత్రం మంత్రాలయం 5 గంటల 30 నిమిషాలకు అభయాంజనేయ స్వామి ఆలయం సమీపంలో 5 మోటారు సైకిళ్ళు, 1 ఆటోను దొంగిలించిన ఏవన్ ముద్దాయి తెర్నేకల్ ఉప్పర వీరే షను అరెస్టు చేసినట్టు డిఎస్పీ శ్రీనివాసాచార్ తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పీ స్పందించి మాట్లాడుతూ వీటి విలువ రు 3, 65, 000(అక్షరాల మూడు లక్షల అరవైవేల రూపాయలను ఆయన వివరించారు. ముద్దాయిలు ఏ1, ఏ2లు ఎక్కడబడితే అక్కడ తిరుగుతూ జల్సాలకు, మద్యానికి బానిసలై సులభమైన పద్దతిలో డబ్బుతో జల్సాల కు బానిసలై ఈజీ మని కోసం సమారు ఒక సంవత్సరం నుండి మంత్రాలయం, ఎమ్మిగనూరు టౌన్, కోసిగి, కర్నూలుటౌన్, కళ్యాణదుర్గం టౌన్ స్టేషన్ పరిధిలో రోడ్డుపై ఆపి ఉన్న మోటారు సైకిళ్ళను, ఆటోలను, తమదగ్గర ఉన్న కట్టరుతో కీ వైరును కట్‌చేసి డైరెక్టు కనెక్షన్ ఇచ్చి అక్కడి నుంచి దానిని దొంగిలించి వాటిని ఒక చోట పెట్టుకొని తర్వాత అక్కడి నుంచి తీసుకెళ్ళి కర్నాటక రాష్ట్రంలో గుర్తు తెలియని వ్యక్తులకు అమ్ముకోగా వచ్చిన డబ్బుతో తమ జల్సాలు చేసేవారని డిఎస్పీ వివరించారు. ఏ2 పారిపోయినట్లు డిఎస్పీ తెలిపారు. అతి త్వరలో రెండవ ముద్దాయిని కూడా అరెస్టు చేస్తామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మంత్రాలయం సీఐ, ఎస్సై, కానిస్టేబుళ్ళు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జన ఊరేగింపులో గొడవలు జరిగితే చర్యలు తప్పవు

-స్థానిక ప్రజలకు హెచ్చరికలు చేసిన ఎమ్మిగనూరు డిఎస్పీ శ్రీనివాసాచార్

**మంత్రాలయంమేజరున్యూస్‌:** మంత్రాలయంలో నిర్వహించి గణేష్ విగ్రహ నిమజ్జనం సమయంలో ఎలాంటి గొడవలు చోటు చేసుకొన్నా చర్యలు తప్పవని ఎమ్మిగనూరు డిఎస్పీ శ్రీనివాసాచార్ స్థానిక పెద్దమనుషులతో స్థానిక పోలీసుస్టేషన్‌లో నిర్వహించిన సమావేశంలో డిఎస్పీ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకొన్నా అందుకు స్థానిక పెద్దమనుషులే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. గణేష్ విగ్రహాల ఏర్పాటు సమయంలో ప్రశాంత వాతావరణం ఉండాలన్నారు. నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకొన్నా అందుకు పెద్దమనుషులే బాధ్యులౌతారని డిఎస్పీ హెచ్చరికలు చేశారు. నిమజ్జనం సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు కొనసాగినా అందుకు పెద్దమనుషులే కారణమౌతారని ఆయన హెచ్చరించారు. దీంతో స్థానిక సమావేశానికి హాజరైన స్థానికులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానికపోలీసులు కూడా ముందు జాగ్రత్తలు చేపట్టాలని హెచ్చరికలు చేశారు.


గొడవలు జరిగితే చర్యలు తప్పవని స్థానికులను హెచ్చరించిన డిఎస్పీ శ్రీనివాసాచార్

# 500 లీటర్ల బెల్లంఊట ధ్వంసం

**10లీటర్ల నాటుసారా స్వాధీనం..**
**ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు.. అరెస్టు .. రిమాండ్..**

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడబూరు మండల పోలీసుస్టేషన్ పరిధిలోని ముచ్చి గేరి గ్రామానికి సమీపంలో ఉన్న గంగమ్మ గొట్టు కొండల్లో ఇద్దరు వ్యక్తులు నాటుసారా కాపు కాస్తున్నరన్న సమాచారం అందుకున్న పెద్దకడుబూరు ఎస్ఐ నిరంజన్ రెడ్డి. పోలీసు సిబ్బంది బుధవారం నాటుసారా తయారు చేసే వ్యక్తులు పై దాడి చేసి 500లీటర్ల బెల్లం ఊట ధ్వంసం చేసినట్లు ఎస్ఐ నిరంజన్ రెడ్డి బుధవారం విలేకరుల కు తెలిపారు. అలాగే ముచ్చిగేరి గ్రామానికి చెందిన మేకల నరసప్ప. మేకల తిక్కన్న వద్దనుంచి 5లీటర్లుచొప్పున మొత్తం 10లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకుని వారివురిపై కేసునమోదు చేసి రిమాండ్ కుతరలించడం జరిగిందని అయన తెలిపారు. అధేవిధంగా మండలంలో కర్నా టక మద్యం రవాణా చేసిన అమ్మకాలు జరిపిన. నాటుసారా తయారు చేసిన విక్రయాలు కొనసాగించే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.





# డీఎస్పీ వెంకటరామయ్యను కలిసి వైసీపీ నాయకులు

**తుగ్గలి, మేజర్‌న్యూస్‌:** పత్తికొండ డీఎస్పీగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన వెంకటరామయ్యను బుధవారం వైసీపీ మండల కన్వీనర్ జిట్టా నగేష్‌యాదవ్, మాజీ జడ్పీటీసీ నారాయణనాయక్, మాజీ సర్పంచ్ హనుమంతరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు డీఎస్పీని సత్కరించారు. గ్రామాల్లో ప్రశాంత వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. పోలీసు వ్యవస్థలో డీఎస్పీ వెంకటరామయ్యకు మంచి పేరు ఉందని ఆయన తెలిపారు.



# రక్తదానం ప్రాణదానంతో సమానం


రక్తదానం చేస్తున్న దృశ్యం

**కల్లూరు, మేజర్‌న్యూస్‌:**
రక్తదానం ప్రాణదానంతో సమానమని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి అన్నారు. నగరంలోని కేవీ సుబ్బారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ఎల్ఈవీఎస్ సంస్థ మొదటి వార్షికోత్సవం సందర్భంగా ఎంటర్‌ప్రెన్యూరియల్ మెగా బ్లడ్ క్యాంప్ నిర్వహించారు. ఈ క్యాంపును వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం వల్ల ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కేవీఎస్ఆర్ ఇంజనీరింగ్ విద్యాసంస్థల అధినేత కేవీ సుబ్బారెడ్డి, ఏపీఎస్పీ బెటాలియన్ డీఎస్పీ మహబూబ్‌బాష, తాలూకా సీఐ శ్రీధర్, ఉలిందకొండ ఎస్ఐ ధనుంజయ, రవి పాల్గొన్నారు.




# కూలిన మట్టిమిద్దె – తప్పిన పెనుప్రమాదం

**దొర్నిపాడుమేజర్,న్యూస్‌:**
మండల పరిధిలోని క్రిష్టిపాడు గ్రామంలో మంగళవారం రాత్రి మట్టిమిద్దె కూలింది. గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గ్రామానికి చెందిన ముస్కీంసాబు గారి రమిజాబికి చెందిన మిద్దె కూలిందని ఆ సమయంలో వారు ఇంటిలో నిద్రిస్తుండగా సుమారు అర్ధరాత్రి 12గంటల సమయంలో వారు పడుకున్న మంచం ప్రక్కన పెద్ద శబ్దంతో మిద్దె కూల డం జరిగింది. శబ్దం విన్న దంపతులు భయంతో ఉలిక్కిపడి లేచి పరుగున బయటికి రావడం జరిగింది. గ్రామ సేవకుల ద్వార సమాచారం తెలుసుకున్న తహశీల్దార్ సుభద్ర ఆదేశాల మేరకు గ్రామ రెవెన్యూ అధికారి సాంబశివుడు కూలిన మట్టిమిద్దెను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మట్టి మిద్దె పూర్తిగా నాని కూలడం జరిగిందని అదృష్టవశాత్తు భార్య భర్తలు పెద్ద ప్రమాదం నుండి బయటపడటం జరిగిందని ఆయన తెలిపారు. నివేదికలు తయారు చేసి ఉన్నతాధికారులకు పంపిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వి.ఆర్.ఒ సాంబశివుడు, విలేజ్ సర్వేయర్ గంగాధర్, వి.ఆర్.ఎలు చెన్నయ్య, లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# పేడరంగు పౌడర్ సేవించి వ్యక్తి మృతి

**అవుకుమేజర్,న్యూస్‌:** అవుకు మండలం సంఘపట్నం గ్రామానికి చెందిన పోతి చాకలి చిన్న అంకాలు (31) మృతి చెందడం జరిగింది. వివరాల్లోకి వెలితే చాకలి చిన్న పుల్లయ్య కుమారుడు పోతి చాకలి చిన్న అంకాలు మద్యానికి బానిసై ప్రతిరోజు అతని భార్య అయిన లక్ష్మితో గొడవ పడుతూ ఉండగా బుధవారం భార్యతో గొడవపడి మద్యానికి డబ్బులు ఇవ్వలేదని జీవితంపై విరక్తి చెంది పేడరంగు పౌడర్‌ను సేవించి వాంతులు చేసుకుంటుండగా కుటుంబ సభ్యులు గమనించి అవుకు ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లి చికిత్స పొందుతూ బుధవారం సాయంత్రం 4ః45గంటలకు చనిపోవడం జరిగింది. ఇతనికి ఇద్దరు కుమారులు భార్య కలరు. భార్య ఫిర్యాదు మేరకు అవుకు ఎస్.ఐ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# తండ్రి మందలించాడని అలిగి..

-ఇంటి నుంచి వెళ్లి పోయిన ఇంటర్ విద్యార్థి


కనిపించకుండా పోయిన అనిల్ కుమార్

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** అల్లరిగా తిరగడు పరీక్షలు దగ్గర పడుతున్నాయి. చదువుకొమ్మని మందలించినందుకు తండ్రిపై అలిగి ఇంటి నుంచి అనిల్‌కుమార్ అనే విద్యార్థి వెళ్లి పోయినట్లు సీఐ గంగాధర్ తెలిపారు. పూజారి వెంకటేశ్వర్లు మండల కేంద్రమైన గోనెగండ్లలో రేషన్ డీలర్‌గా ఉన్నారు. ఆయన రెండో కుమారుడు అనిల్ కమార్ ఎమ్మిగనూరులోని వైష్ణవి కాలేజి నందు మొదటి సంవత్సరం ఇంటర్ మీడియట్ చదువుతున్నాడు. ఆది వారం మధ్యహ్నం వెంటేశ్వర్లు తన కుమారుడిని చదువు కో అల్లరిగా తిరగవద్దని మందలించాడు. దీంతో తల్లిదం డ్రుల మీద కోపంతో ఆదివారం సాయంత్రం ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయాడు రాత్రి అయినప్పటికి ఇంటికి రాకపోవడంతో ఆచూకి కోసం గ్రామంలోని అనిల్ కుమార్ స్నేహి తులను అడిగారు. అయినప్పటికి సమాచారం రాలేదు. దీంతో బంధువులు గ్రామాలకు కూడా వెళ్లి విచారించారు.తన కుమారుడి జాడ తెలియలేదు. ఇక చేసేంది. లేక బుధవా రం ఉదయం స్థానిక పోలీస్ స్టేషన్ లో తండ్రి పూజారి వెంకటేశ్వర్లు, తల్లి పద్మావతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# హత్య కేసులో ముద్దాయి అరెస్ట్

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది మండలంలోని గాజులపల్లె ఆర్ఎస్ గ్రామంలో జూన్ 26వ తేదీన జువాజీ దాసు అనే వ్యక్తి హత్యా కేసులో ముద్దాయి కోళ్ళ మోహన్‌ను అరెస్ట్ చేసినట్లు మహానంది ఎస్సై రామమోహన్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన తెలిపిన వివరాల మేరకు కోళా మోహన్, గోపవరం వీఆర్వో నల్లబోతుల జయరాముడు దగ్గర తాను హత్య చేసినట్లు ఒప్పుకొని లొంగిపోయారని ఆయన తెలిపారు. 26వ తేదీ రైల్వే గేటు సమీపంలో జరిగిన ఈ హత్యను అనుమానాస్పద కేసులో నమోదు చేయడం జరిగిందని, దాసు భార్య సావిత్రమ్మ ఫిర్యాదు మేరకు అప్పట్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేశామన్నారు. నంద్యాల రూరల్ సీఐ శ్రీనివాసరెడ్డి విచారణ చేసి మోహన్‌ను అరెస్ట్ చేయడం జరిగిందని తెలిపారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు



**పాములపాడు మేజర్ న్యూస్ :** నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్సై సురేష్ బాబు అన్నారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ ముందు వాహనాల తనిఖీలు నిర్వహించి ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాల పై చలానా విధించారు ఎస్సై మాట్లాడుతూ రవాణా శాఖ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయడంతోపాటు జరి మానాలు విధిస్తామన్నారు. వాహనదారులు తప్పనిసరిగా ధృవికరణపత్రాలు, లైసెన్సులు, ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలన్నారు. ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే జైలుకు వెళ్లాల్సి వస్తుంది అన్నారు.

సూర్య
గురువారం | 05 సెప్టెంబరు 2024

# అక్రమ కట్టడాలపై అధికారుల చర్యలు


అక్రమ కట్టడాలను తొలగిస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణ శివార్లలోని 537 సర్వేనెంబర్‌లో ప్రభుత్వానికి సంబంధించిన స్థలంలో ప్రహరీ గోడ నిర్మించి ఆక్రమణ చేశారని తాసిల్దార్ జ్యోతి రత్నకుమారి ఆధ్వర్యంలో వాటిని తొలగించేందుకు బుధవారం చర్యలు చేపట్టారు. బాచ్చాపురం గ్రామానికి చెందిన సుద్ద మల్ల నిర్మల ఆర్ ఎస్ ఆర్ ప్రకారం ప్రభుత్వ రస్తాకు సంబంధించిన స్థలంలో ప్రహరీ గోడ నిర్మించాలని వాటిని తొలగించాలని తాము వారికి నోటీసులు అందించామని తహసిల్దార్ జ్యోతి రత్నకుమారి మేజర్‌న్యూస్‌కు తెలిపారు. వారు తమ నోటీసుకు స్పందించకపోవడంతో పోలీసుల సహాయంతో తొలగించే చర్యలు ప్రారంభించామన్నారు. ఇది ఇలా ఉండగా తమకు రెండు రోజుల క్రితమే నోటీసు ఇవ్వడం జరిగిందని సమయం ఇస్తే తామే స్వచ్ఛందంగా తొలగించడం జరుగుతుందని అధికారులకు చెప్పామని కానీ వారు తమ విజ్ఞప్తిని పట్టించుకోలేదని సుద్ధమల్ల నిర్మల వాపోయారు.

## ఎమ్మెల్యే అఖిలప్రియ పిలుపుతో వరద బాధితులకు విరాళాల వెల్లువ

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పిలుపుమేరకు విజయవాడ వరద బాధితుల కోసం ఆపన్న హస్తము అందించేందుకు పలువురు ముందుకు వచ్చారు.ఆళ్లగడ్డపట్టణానికి చెందిన ప్రజ్ఞా విద్యా సంస్థల చైర్మన్ హేమలత రెడ్డి, నరసింహారెడ్డి దంపతులు రూ. 40 వేలు, ఆళ్లగడ్డ టిడిపి నాయకులు సింగం భరత్ రెడ్డి రూ. 10 వేలు, రుద్రవరం మండలం ఆలమూరు, కొండమాయపల్లె గ్రామానికి చెందిన పివి రమణ, సింగతల మహేష్ రెడ్డి లు చెరో 10 రూపాయల విరాళం ఎమ్మెల్యే అఖిల ప్రియకు అందజేశారు.


ఎమ్మెల్యే అఖిలప్రియ కు విరాళం అందజేస్తున్న సింగం భరత్ రెడ్డి

## వినాయకచవితి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు ప్రశాం తంగా శనివారం వినాయక విగ్రహ ప్రతిష్ట సోమవారం నిమజ్జన కార్యక్రమాలు జరుపుకో వాలని గోనెగండ్ల సీఐ గం గాధర్ కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ అల్లర్లకు పాల్పడితే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పండుగను భక్తి శ్రద్ధల తో జరుపుకోవాలని ఆయన కోరారు. వినాయక మండపాలు ఏర్పాటు చేసుకునే వినాయక బృందాల సభ్యులు విద్యుత్ శాఖ, పంచాయతీ, అగ్రిమాపక శాఖ అనుమతులు మొదట తీసుకొని అనంతరం పోలీసుల అనుమతి తీసుకున్న తరువాత వినాయక మండపాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మండపాలను రోడ్డులో ఏర్పాటు చేసుకోరాదన్నారు. గోనెగండ్ల తదితర ప్రాంతాల ప్రజలు సోమవారం గాజులదిన్నె ప్రాజెక్టులో సాయంత్రం లోపు నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఎలాంటి గొడవలకు తావు ఉండరాదని మతసామరస్యాన్ని పాటించాలని నిమజ్జనంకు చిన్నపిల్లను తీసుకువెళ్లారాదని కోరారు.


మాట్లాడుతున్న సీఐ గంగాధర్

## ఉత్తమ ఉపాధ్యాయురాలిగా రామలక్ష్మమ్మ

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** చాగలమర్రి పట్టణంలోని జిల్లా పరిషత్ ఓరియంటల్ బాలికల ఉన్నత పాఠశాలలో బౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న రామలక్ష్మమ్మకు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనట్లు ప్రధాన ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి తెలిపారు.ఈ నెల 5న జిల్లా కేంద్రమైన నంద్యాలలో జరిగే ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో ఉత్తమ ఉపాధ్యాయురాలుగా పురష్కారాన్ని అందుకుంటారని హెచ్‌ఎం తెలియజేసారు. రామలక్షుమ్మ ఎంపిక పట్ల హెచ్‌ఎం విజయలక్ష్మి,ఉపాధ్యాయులు బృందం హర్షం వ్యక్తం చేశారు.


ఎంపికైన రామలక్షమ్మ

## వీధి కుక్కల బెడదను తప్పించాలి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** నగరంలో వీధి కుక్కల బెడద ఎక్కువగా మారిందని, వెంటనే వాటి బెడద నుంచి ప్రజలను తప్పించాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఐక్య వేదిక నగర అధ్యక్షురాలు మీసాల సుమలత కోరారు. బుధవారం నగరంలోని 48వవార్డు రోజా వీధిలో ప్లకార్డులు పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగరంలో జంతు సంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కుక్కల జనన నివారణ శస్త్రచికిత్సలను చేపట్టాలన్నారు. ప్రజలు కూడా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.


నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

## వినాయకచవితి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి - ఎస్.ఐ వి. వెంకటేష్

- వినాయక విగ్రహాలకు పోలీసుల అనుమతి తప్పనిసరి
- మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి


వినాయక ఉత్సవ కమిటీ, గ్రామ పెద్దలతో మాట్లాడుతున్న ఎస్.ఐ వి. వెంకటేష్

**దొర్నిపాడుమేజర్,న్యూస్:** ఈ నెల 7వ తేదీ నుండి ప్రారంభమవుతున్న వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్.ఐ వి. వెంకటేష్ సూచించారు. బుధవారం మండల కేంద్రమైన దొర్నిపాడు పోలీసు స్టేషన్ నందు ఎస్.ఐ వి. వెంకటేష్ ఆధ్వర్యంలో వినాయక ఉత్సవ కమిటీ గ్రామ పెద్దలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్.ఐ వెంకటేష్ మాట్లాడుతూ వినాయక ఉత్సవ కమిటీల వారు నియమనిబంధనలు పాటించాలని పార్టీలకతీతంగా వినాయక చవితి పండుగలను జరుపుకోవాలన్నారు. మండలంలోని అన్ని గ్రామాల వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకునే వారు తప్పనిసరిగా పోలీసు వారి అనుమతి తీసుకోవాలన్నారు. సింగిల్ విండో విధానంగా ఆన్‌లైన్ లో అనుమతులు పొందాలన్నారు. విగ్రహాల దగ్గర భక్తి పాటలతో ఉత్సవాలను జరుపుకోవాలని గ్రామాలలో నిమజ్జనం రోజున పోలీసు వారి సూచనలు పాటించి పోలీసు వారిని సహకరించాలన్నారు. గ్రామాలలో మూడవరోజు నిమజ్జనం ఉంటుందని అలాగే డీజేలకు అనుమతి లేదన్నారు. మండపాల దగ్గర మద్యం సేవించి అల్లర్లను పాల్పడితే వారి పై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో వినాయక ఉత్సవ కమిటీ వారు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** వర్షాకాలం సీజన్లో ప్రబలే వ్యాధులు, విష జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చాగలమర్రి పిహెచ్సి వైద్యాధికారిణి పి.అంజలి పెర్కొన్నారు. ఆమే బుధవారం ఫ్యామిలి డాక్టర్ ప్రోగ్రాంలో భాగంగా బుధవారం మండల కేంద్రమైన చాగలమర్రిలోని 3వ సచివాలయ కార్యాలయంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఎఫ్‌ఎపి కార్యక్రమంలో 55 మంది షుగర్, బిపి, జ్వర భాదితులు అలాగే 6 మంది గర్భవతులు, వివిధ ఆరోగ్య సమస్యలతో భాదపడుతున్న వారిని పరిక్షించి వారికి మందులు అందజేమన్నారు. 3వ సచివాలయ పరిధిలోని కొత్త ఎస్ కాలనిలో దీర్ఘకాలిక వ్యాధులతో, మంచానికే పరిమిత మై రోగులు ప్రకాశమ్మ, బోడేల్ల నారమ్మ, తిరుపతయ్యలను వారి ఇంటి వద్దకే వెళ్ళి వారిని పరిక్షించి, మందులు అందజేయడం జరిగిందన్నారు. అలాగే కొత్త ఎస్సి కాలనిలోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి చిన్నారుల ఆరోగ్యానికి సంబంధించి తీసుకోవలసిన జాగ్రత్తలపై, వారికి అందించాల్సిన పౌష్టికాహారం, పరిసరాల శుభ్రతపై కార్యకర్త హాసీనాకు పలు సేచనలు చేశారు. అలాగే స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవలసినజాగ్రత్తలపైఅవగాహన కల్పించారు. సూపర్వైజర్ రామలింగా రెడ్డి, సిహెచ్‌ఓ సురేంద్ర, ఎఎన్‌ఎం గార్లెట్. ఆశ వర్కర్లు పుష్పలత, సరళ, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.


సచివాలయంలో వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ అంజలి

# పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలను పూజిద్దాం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులను పూజిద్దాం నంద్యాల పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలంటే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు కాకుండా మట్టి విగ్రహాలను పూజించాలని శ్రీగురురాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాల డైరెక్టర్ షేక్షావలిరెడ్డి పేర్కొన్నారు. వినాయక చవితి పపర్వదినం పురస్కరించుకుని శ్రీగురురాజ పాఠశాలలోని ఉపాధ్యాయులకు 200ల మట్టి వినాయకులను ఆయన పంపిణీ చేశారు. ప్రకృతి మానవాళికి ఓవరం లాంటిదని తెలిపారు. అలాంటి ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు. ప్రకృతి వినాశనానికి దోహదపడే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను మానుకుని మట్టితో చేసే విగ్రహాలను పూజించాలని తెలిపారు.


మట్టి విగ్రహాలను పంపిణీ చేసిన డైరెక్టర్ షేక్షావలిరెడ్డి

## మండపాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి ..ఎస్సై సునీల్ కుమార్



**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** వినాయక చవితి విగ్రహాలకు ఏర్పాటు చేసే మండపాలకు పోలీస్ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్సై సునీల్ కుమార్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో గ్రామాల్లోని వినాయక చవితి కమిటీలతో సమావేశం నిర్వహించారు. డిజె సౌండ్ బాక్సలకు అనుమతి లేదని రోడ్లమీద మండపాలు ఏర్పాటుకు అనుమతులు ఉండవని మండపాలు ఏర్పాటు చేసుకునే కమిటీ సభ్యులు తప్పనిసరిగా పోర్టల్ లో నమోదు చేసుకోవాలని విద్యుత్ శాఖ అనుమతి తీసుకొని అగ్ని ప్రమాదాల జరగకుండా చూసుకోవాలన్నారు. మండపాల వద్ద పారిశుద్ధ్య కార్యక్రమాలు విధిగా చేపట్టాలని నిమజ్జనం మూడవరోజు చీకటి పడేలోపు పూర్తి చేయాలని నిమజ్జనం చేసే చెరువు లేదా కాలువలు అయినచో వాటి వివరాలు పోలీసు వారికి ముందుగా రూటు వివరాలు తెలియజేయాలని మండపంలో సీసీ కెమెరా ఏర్పాటు చేసుకొని 24 గంటలు ఒకరు పర్యవేక్షిస్తూ ఉండాలని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చేసుకోకుండా కమిటీ సభ్యులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వినాయక చవితి కమిటీ సభ్యులు హాజరయ్యారు.

# ఉప్పొంగిన కుందరవాగు

- నిలిచిపోయిన రాకపోకలు

**ఉయ్యాలవాడమేజర్,న్యూస్:** ఉయ్యాలవాడ ఇంజెడు సమీపంలోని కుందరవాగుకు ఎగువలో మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు కుందరవాగు ఉప్పొంగింది. బుధవారం ఉదయానికల్లా వంతెనపైకి వర్షపు నీరు చేరుకుంది. దీంతో సమాచారం అందుకున్న తహశీల్దార్ శ్రీనివాసులు, ఎస్.ఐ రామాంజనేయ రెడ్డి బయలుదేరి వెళ్లి ఇంజెడు నుండి ఆళ్లగడ్డ వైపు వెల్లే ప్రజలు ఎవరు కుందరవాగు దాటి వెళ్లరాదని హెచ్చరించారు. అంతేకాక వాగు దగ్గర పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు.



## విజయవాడ వరద బాధితులకు బాసటగా నిలిచిన ఎమ్మెల్యే అఖిలప్రియ

**వరద బాధిత సహాయనిధికి రూ. 5 లక్షలు విరాళం**


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అఖిలప్రియ

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** వరద ఉధృతితో విజయవాడ అతలాకుతలమైందని,ప్రజలు చాలా అవస్థలు పడుతున్నారని వారికి బాసటగా మా వంతు సహాయంగా స్వర్గీయ భూమా శోభనాగిరెడ్డి ట్రస్ట్ తరఫున రూ. 5 లక్షల రూపాయలు విరాళంగా ప్రకటిస్తున్నామని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ అన్నారు.బుధవారం తుఫాను కారణం గా విజయవాడలో వచ్చిన వరదలపై ఆమె విలేకరులతో మాట్లాడు తూ విజయవాడ లో ప్రజల బాధలు చూస్తుంటే ఆళ్లగడ్డలో జరుగు తున్నంత బాధగా ఉందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వయంగా వెళ్లి ప్రజల స్థితిగతులను నేరుగా తెలుసుకో వడం జరుగుతోందని, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల అధికారులను అందరినీ విజయవాడకు చేర్చి వారితో సహాయక చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. మేము కూడా విజయవాడలోని 43వ వార్డులో ఒక ప్రాంతాన్ని ఎంచుకొని అన్నదాన కార్యక్రమం చేపడుతున్నామన్నారు. ఈ వరదలకు ముఖ్య కారణం ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి భవన సముదాయాలను నిర్మించి వ్యాపారాలు చేసుకుంటున్నారని, వీరి ఆక్రమణలతోనే చాలామంది ప్రజలు తీవ్ర ఇబ్బందులకుగురవుతున్నారన్నారు.అలాగే ఆళ్లగడ్డపరిధిలోకూడా ఎవరైనా ప్రభుత్వ భూములు, కాలువలు కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టి ఉంటే ముందే స్వచ్ఛందంగాతొలగించుకోవాలని,లేకపోతే అధికారులు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఏపార్టీ వారైనా, ఎంతటి వారైనా వదిలే ప్రసక్తి లేదని హెచ్చరించారు. వరద బాధితుల సహాయం కోసం దాతలు ముందుకు రావాలన్నారు.

## ఎరువుల దుకాణంలో విక్రయాలు నిలిపివేత

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది మండల పరిధిలోని బుక్కాపురం శ్రీకృష్ణ ఎరువుల దుకాణంలో విక్రయాలు నిలిపి వేస్తున్నట్లు మహానంది మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరెడ్డి తెలిపారు. బుధవారం నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో దుకాణంలో సరైన అనుమతులు లేని 672000 విలువ చేసే 24 టన్నుల ఎరువుల ఉన్నట్లు గుర్తించి వాటి అమ్మకాలను నిలుపుదల చేయడం జరిగిందన్నారు. ఎరువుల డీలర్లు తప్పని సరిగ్గా తమ ఎరువుల లైసెన్స్‌లో ఫారం 0 జత చేసుకోవాలన్నారు. అదే విధంగా ధరల పట్టికలో ఎప్పటికప్పుడు వివరాలను పొందు పరచాలన్నారు. రైతులకు ఇచ్చే బిల్లులపై రైతుల సంతకాలు తప్పని సరిగ్గా తీసుకోవాలన్నారు. రాత్రి రిజిస్టర్‌ను మెయిటెన్ చేయాలన్నారు. ఈ పాస్ మిషన్ ద్వారా మాత్రమే ఎరువులను విక్రయించాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎరువులు అమ్మితే ఎరువుల నియంత్రణ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.


బుక్కాపురం ఎరువుల దుకాణంలో ఎరువులను పరిశీలిస్తున్న దృశ్యం

## గణేష్ ఉత్సవాలను విజయవంతం చేద్దాం..



**డోన్,మేజర్‌న్యూస్ :** రాబోయే గణేష్ ఉత్సవాల ను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని తహశీల్దార్ నాగమణి, పట్టణ సిఐ.ఇంతియాజ్ భాష కోరారు.ఆ మేరకు బుధవారం పట్టణంలోనిరాములదేవాలయంలో గణేష్ఉత్సవ కమిటీ అధ్యక్షులు కె వి ఫణిరాజ్,మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్రికె హరికిషన్ ల ఆధ్వర్యంలో మండపం నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఉత్సవాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై పలు సూచనలు చేయడం జరిగింది.అనంతరం వెంకటాపురం చెరువు లో జరిగే నిమ్మజ్జన కార్యక్రమం దృష్ట్యా చెరువును పరిశీలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏ ఈ సురేష్, ఎలక్ట్రికల్ జె ఈ శశిధర్,ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి హనుమంత రెడ్డి,రామకిష్ణ,శ్రీరామ్,శ్రీనివాసులు,ఆంజనేయ గౌడ్,బచ్చు చక్రి తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి.. ఎస్ ఐ సురేష్ బాబు

**పాములపాడు మేజర్ న్యూస్ :** రాబోయే వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మండపాలు ఏర్పాటు చేసి వినాయక విగ్రహాలు ప్రతిష్టించి ఉత్సవాలు నిర్వహించదలచిన వారు తప్పని సరిగా ముందస్తు పోలీసు అనుమతి పొంది ఈ క్రింద తెలిపిన నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించి ప్రశాంత వాతావరణంలో పండగ జరుపుకోవాలని ఎస్సై సురేష్‌బాబు అన్నారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.వినాయక చవితి సందర్భంగా మండపం వద్ద పాటించవలసిన నియమ నిబంధనలు మరియు తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలు వినాయక "విగ్రహ ప్రతిష్ఠ పందిళ్ళు/మండపాలు" ఏర్పాటు చేసుకోవడానికి సంబంధిత పోలీస్ స్టేషన్ లో ఎస్ హెచ్ ఓఅనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు.వినాయక విగ్రహ ప్రతిష్ఠ పందిళ్ళు,మండపాలు ఏర్పాటు చేసుకోవడానికి 5 లేదా అంతకంటే ఎక్కువ మంది కమిటీగా ఏర్పడి వారి వివరాలు సంబంధిత పోలీస్ స్టేషన్లో ఇవ్వాలన్నారు స్పీకర్లను ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు మాత్రమే ఉపయోగించాలని. లౌడ్ స్పీకర్లను సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు మరియు రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు ఎటువంటి స్పీకర్లను ఎట్టిపరిస్థితులలోను ఉపయోగించరాదని హెచ్చరించారు. భద్రత కొరకు రాత్రి సమయాల్లో



మండపాల వద్ద కమిటీ సభ్యులే కాపలాగా ఉండాలన్నారు రాత్రి సమయాలలో మండపాలలో డబ్బులు, బంగారం లాంటి విలువైన వస్తువులు ఉంచరాదని సూచించారు. .ఊరేగింపు సమయంలో పోలీస్ వారి అనుమతి లేకుండా వేషధారణలు, ఎక్కువ శబ్దము వచ్చే వాయిద్యాలు అనగాడి.జే. మొదలుగునవి అనుమతించరాదు. పందిళ్ళ వద్ద మరియు ఊరేగింపు సమయాలలో అనుచిత ప్రదర్శనలు, అసభ్య నాట్య ప్రదర్శనలు జరుగకుండా మరియు మద్యం లేదా మత్తు పదార్థాలను సేవించిన వారు లేకుండా ఉండే విధంగా ఉత్సవ నిర్వాహకులు బాధ్యత వహించాలి. వినాయక చవితి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మొక్కల సంరక్షణ ముఖ్యం

**ఉయ్యాలవాడమేజర్,న్యూస్ః**

మొక్కలను నాటడం ముఖ్యం కాదని వాటి సంరక్షణ ఎంతో ముఖ్యమైన అంశమని ఎంపిడీఓ ఉమామహేశ్వరరావు అన్నారు. బుధవారం ఉదయం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నాటిన 100 మొక్కలను ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, ఏపీవో రవి ప్రకాష్, టెక్నికల్ అసిస్టెంట్లు ఓబుల్ రెడ్డిలతో కలిసి పరిశీలించారు. మొక్కలను సంరక్షించడం ద్వార హరిత వనాలను నిర్మిద్దామని పిలుపునిచ్చారు.



నాటిన మొక్కలను పరిశీలిస్తున్న అధికారులు

## రహదారులన్నీ బాగు చేస్తాం..!

**పరిశీలించిన ఎమ్మెల్యే బీవీ**


రోడ్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బీవీ

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** వర్షం కారణంగా దెబ్బతిన్న రహదారులన్నీ బాగు చేసి చూపిస్తామని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని మరమ్మతులకు గురైన శివ సర్కిల్, కర్నూలు బైపాస్ రోడ్డు రహదారులను ఆయన పరిశీలించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఐదేళ్ల వైకాపా పాలనలో గంప మట్టి కూడా వేసి రహదారులు బాగు చేయలేదని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా విస్తరంగా కురుస్తున్న వర్షాల కారణంగా వాహనాల తాకిడి వల్లరహదారులు పూర్తిగా గుంతలు, గోతలు పడ్డాయి అన్నారు.గ్రామాల్లో కూడా మరమ్మతులకు గురైన రహదారులు అన్నిటిని మూడు రోజుల్లోనే రహదారు పనులు పూర్తి చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. ఆయన వెంట టీడీపీ నాయకులు రాందాస్ గౌడ్, తురేగల్ నజీర్ అహమ్మద్, అమానుల్లా, బాషా, రూరల్ ఎస్ఐ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి


రోడ్డు పై ప్రవహిస్తున్న వక్కిలేరు వాగు ను పరిశీలిస్తున్న అధికారులు

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** ఎడతెరిపిలేకుండాకురుస్తున్న వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపిడిఒ మహబూబ్ దౌలా,ఏఎస్ఐ నబీ లు కోరారు. బుధవారం మండలంలోని కలుగోట్లపల్లె,బ్రాహ్మణపల్లె గ్రామాల వద్ద వక్కిలేరు వాగు ప్రవహిస్తుండడంతో, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు వక్కిలేరు వాగు పరిసర గ్రామాలైన కలుగోట్లపల్లె, బ్రాహ్మణపల్లె,ఆవులపల్లె గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలనిసూచించారు. కూలిపోయే సిద్ధంగా ఉన్న ఇళ్లల్లో ఎవరు నివాసం ఉండరాదు అన్నారు. పరివాహ ప్రాంతాల్లో నీటిలోకి ఎవరు వెళ్లొద్దని తెలిపారు.వర్షం కారణంగా విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లకు షార్ట్ సర్క్యూట్ వచ్చే అవకాశం ఉన్నందున వాటికి దగ్గరగా ఎవరు వెళ్లొద్దన్నారు. కురుస్తున్న వర్షాలపై రెవిన్యూ అధికారులు పట్టించుకోకపోవడం కొసమెరుపు..

## అబాకస్ పోటీల్లో చైతన్య పాఠశాల విద్యార్థినీ ప్రతిభ


విద్యార్థినిని అభినందిస్తున్న ప్రిన్సిపల్ విజయలక్ష్మి, వైస్ ప్రిన్సిపల్ రాధమ్మలు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని రైతుబజార్ శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 3వ తరగతి చదువుతున్న సయ్యద సపూర ఈనెల 1వ తేదీన గుంటూరులో రాష్ట్రస్థాయిలో జరిగిన అబాకస్ పోటీల్లో నంద్యాల జిల్లా నుంచి ఎంపికైందని ఏజీఎం సురేష్, ప్రిన్సిపల్ విజయలక్ష్మిలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన కారణంగా ప్రిన్సిపల్ విజయలక్ష్మి, వైస్ ప్రిన్సిపల్ రాధమ్మలు అభినందించారు. ఏఓ జునైద్, డీన్ దస్తగిరి, ఇన్‌చార్జి సరితలు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలిగా జీనత్ జహాన్ ఎంపిక



**గడివేములమేజర్ న్యూస్:** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఏటా సెప్టెంబర్ 5న ప్రదానం చేసే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు గడివేముల మండలం నుంచి ఒకరు ఎంపికయ్యారు. గని గ్రామం లోని ఎంఆర్‌పిఎస్ ఉర్దూ పాఠశాల లో ఎస్ జి టి గా పనిచేస్తున్న జీనత్ జహాన్ అవార్డు కు ఎంపికైనట్లు కలెక్టర్ కార్యాలయం నుంచి వెలువడిన ప్రకటనలో తెలిపారు. 2002 సంవత్సరంలో ఎస్జీటీగా జీనత్ జహాన్ మాధవరం లోని ఎంపీపీ ఎస్ ఉర్దూ పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు చేరారు. ప్రస్తుతం గని ఉర్దూ పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నారు. మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక అయినందుకు పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

## మాజీ ముఖ్యమంత్రిని కలసిన మాజీ ఎమ్మెల్యే

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :**



మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి కలిశారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ క్యాంపు కార్యాలయంలో కలిసిన ఆయన నంద్యాల నియోజకవర్గంలోని పలు అంశాలపై ఇద్దరి మధ్య చర్చ జరిగింది.

సూర్య

గురువారం | 05 సెప్టెంబరు 2024

# వరద నీటిని వృధా చేయొద్దు..



**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్ :**అధికవర్షాలతో పై నుంచి వస్తున్న వరదనీటిని సద్వినియోగం చేయాలని, అన్ని, చెరువులు నింపాలి, త్రాగు,సాగునీటి ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా పరిషత్ చైర్మన్ ఎరబోతుల పాపిరెడ్డి ఇరిగేషన్ అధికారులకు సూచించారు. బుధవారం జిల్లా పరిషత్ స్థాయి సంఘాల సమావేశం చైర్మన్ పాపిరెడ్డి అధ్యక్షతన సిఇఓ జి.నాసర రెడ్డి సమక్షంలో మినీ మీటింగ్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా నీటి పారుదల అధికారులను ఉద్దేశించి చైర్మన్ మాట్లాడుతూ శ్రీశైలంలో 835కు నీరు రాగానే హంద్రీనీవా 40 టీఎంసీ నీటిని వాడుకోవచ్చు, 885 లెవల్ కు నీరు వచ్చేదాకా హంద్రీనీవా కు ఎందుకు నీటిని వదులుకోలేదు, 845 లెవల్ కు శ్రీశైలం లో నీరు రాగానే పోతి రెడ్డిపాడుకు నీటిని వదులుకోవలిగా.. ఇలాంటి నిర్లక్ష్యం ఎందుకు చేశారు. అదృష్టవశాత్తూ వరద నీరు సమృద్ధిగా వర్షానికి నీరు వస్తుంది. ఇలాంటి సందర్భంలో నీటిని వృధాగా పోనియకుండా అధికారులు చర్యలు తీసుకోవాలిగా అని చైర్మన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా నీటినివృదాగా పోనియకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తాగునీటి, సాగు నీటికి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. కొలిమిగుండ్ల నందీపాడు దగ్గర పవర్ గ్రీడ్ వర్క్ జరుగుతుందని అక్కడ ఇతర రాష్టాల వారు 600 నుండి 700 మంది కార్మికులు పని చేస్తున్నారు. అక్కడ జరుగుతున్న పనులు నిలిపి అక్కడ ఉండే జేసిబి,ఇటాచి, టిప్పర్లు అన్ని రవాణా శాఖ అధికారులు కొందరి ప్రోద్భలంతో పట్టుకోచ్చి కేసులు రాశారు. రెండు వారాలుగా వారు వేసిన ఫైన్ కట్టి వాహనాలు తీసుకెళ్తామని తిరుగుతున్న ఎందుకు స్పందించారని రవాణా శాఖ అధికారులను ప్రశ్నించారు. అధికారులు స్పందించి రెండు రోజుల్లో ఫైన్ కట్టించి వదులుతామన్నారు.ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం వదిలి ప్రజలకు సమస్యలు లేకుండా అందుబాటులో ఉండాలని ఏ.ఈ లు ఎవ్వరు సరిగా పనులు చేయడం లేదని విద్యుత్ సమస్యలు అడిగితే ఒక్కరు స్పందించడం లేదని విద్యుత్ సమస్యలు లేకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. కేతవరం నుండి గార్గేయపురం , కల్లూరు మండలం యాపార్లపాడు, గ్రామాలకు అద్వనంగా రోడ్లు ఉన్నాయని వెంటనే వాటిని వేయాలని పంచాయతీ రాజ్ అధికారులకు తెలిపారు. పాణ్యం మండలం కందినాయుని పల్లెకు తాగునీటి సమస్య పరిష్కారం చేయాలని అర్డబ్ల్యూ ఎస్ అధికారులను ఆదేశించారు.కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఎమర్జెన్సీ లో బెడ్లు లేకుండా అపరిశుభ్రంగా ఉన్నాయని వాటిని పరిష్కారం చేయాలని కోరారు. బేలగల్ లో బాలికల హాస్టల్ లో మరుగుదొడ్లకు కనీసం డోర్ లు కూడా లేకుండా ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కారం చేయాలని తెలిపారు. అధికారులు స్పందించి నాడునెడు పనులకింద చేస్తామన్నారు.నందికొట్కూరు ఎమ్మెల్యే గుత్తా జయసూర్య మాట్లాడుతూ రైతులకు ఇస్తున్న విత్తనాన్ని నాణ్యతగా ఇవ్వాలని తెలిపారు. ఎరువుల బస్తాల్లో ఒకటికి 30 రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారని అలాంటి బ్లాక్ మార్కెట్ చేసే వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. అధికారులు స్పందించి అలాంటి చర్యలను వెంటనే గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.తుగ్గలి జడ్పిటిసి మాట్లాడుతూ రాతన, తుగ్గలి,జొన్నగిరి గ్రామాల రోడ్లు అద్వనంగా ఉన్నాయని వెంటనే బాగు చేయాలని కోరారు. విద్యుత్ అధికారులు చాలా వరస్ట్ గా ఉద్యోగం చేస్తున్నారని పల్లెల్లో కరెంట్ లేక రాత్రిళ్ళు బిక్కు బిక్కు మంటూ గడుపుతున్న పట్టించుకోలేదని అసహనం వ్యక్తం చేశారు. మహానంది జడ్పిటిసి మాట్లాడుతూ మండలంలో చాలా గ్రామాలకు రోడ్లు సరిగా లేవని వెంటనే వాటిని బాగు చేయాలని కోరారు.కోడుమూరు జడ్పిటిసి మాట్లాడుతూ గాజులదిన్నె ప్రాజెక్టుకు ఇంకా 2.2 టీఎంసీ నీటిని నింపాలని రైతులకు నీటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.వెల్దుర్తి జడ్పిటిసి మాట్లాడుతూ బస్టాండ్ లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బస్టాండ్ నిర్మాణం చేసి ప్రజలకు ప్రయాణీకులను సౌకర్యం కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సిఇఓ వెంకట సుబ్బారెడ్డి, పగిడ్యాల జడ్పిటిసి దివ్య, ఉమ్మడి జిల్లాల అధికారులు జిల్లా పరిషత్ ఏవో జితేంద్ర, ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మెను ప్రకారం భోజనం వండకపోతే కఠిన చర్యలు- ఎంఈవో

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన విధంగా పాఠశాలలో విద్యార్థుకుల భోజనం ఏర్పాటు చేయకపోతే ఆలాంటి వంట ఏజెన్సీల పై కఠినచర్యలు తీసుకుంటామని ఎంఈవో నీలకంఠ హెచ్చరించాడు. బుధవారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని ఎంఆర్సీ భవనం నందు మండలంలో అన్ని గ్రామాల వంట ఏజెన్సీలు ఆయాపాఠశాలల హెచ్ఎం లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఈవో నీలకంఠ మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన విధంగా మెను ప్రకారం పోషకాహారాలతో కూడిన భోజనం మోతాదు ఇవ్వాలని లేని పక్షంలో ఆ వంట ఏజెన్సీ ల పై కఠినచర్యలు తీసుకుంటామన్నారు. కావున ప్రతి పాఠశాలలో మెను ప్రకారం వంట వండాలని సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల హెచ్ఎంలు. వంట ఏజెన్సీలు పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజన నిర్వాహకుల సమావేశంలో మట్లాడుతున్న ఎంఈవో

## శ్రీశైలంలో ముగిసిన శివచతుస్సప్తాహ భజనలు



**శ్రీశైలం,మేజర్ న్యూస్:** లోక కల్యాణం కోసం శ్రీశైల దేవస్థానం శ్రావణ మాసం సందర్భంగా నిర్వహించిన శివచతుస్సప్తాహ భజనలు భాద్రపద శుక్ల పాడ్యమి రోజు బుధవారంతో ముగిసాయి.ఈ భజన కార్యక్రమంలో శ్రావణ మాసమంతా కూడా నిరంతరంగా రేయింబవళ్ళు అఖండ శివపంచాక్షరి నామభజనను చేయడం జరిగింది. ఆలయ ప్రాంగణములోని వీరశిరోమండపంలో ఈ విశేష కార్యక్రమం నిర్వహించబడినది.కాగా కర్నూలు నగరానికి చెందిన అయిదు భజన బృందాలకు,కర్ణాటకకు చెందిన మూడు భజన బృందాలకు ఈ శ్రావణమాస శివభజనలు చేయడానికి అవకాశం కల్పించబడింది.కాగా పవిత్ర శ్రావణ మాసములో శివనామస్మరణ అత్యంత విశిష్టమైనదిగా చెప్పబడుతోంది.ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని లోక కల్యాణం కోసం ప్రతీ సంవతర్సరం శ్రావణ మాసములో దేవస్థానం అఖండ శివచతుస్సప్తాహ భజనలు నిర్వహిస్తోంది.

## పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** కోవెలకుంట్లలోని రేవనూరు, కలుగోట్ల గ్రామాల్లో మినుము, బెండ పంటలను నంద్యాల రీజనల్ అగ్రికల్చర్ శాస్త్రవేత్తలు రాఘువేంద్ర, జయలక్ష్మిలు పంటలను పరిశీలించి మినువు పంటలో బూడిద తెగులు గమనించి నివారణకు థయోఫనేట్ మెథైల్ 200 గ్రాములు ఎకరాకు, మైక్లో బుటాలిన్ 200 గ్రాములు ఎకరాకు పిచికారి చేసి తెగులు నివారించుకోవచ్చునన్నారు. ఎఓ నిరంజన్, వ్యవసాయ శాఖ సిబ్బంది , రైతులు పాల్గొన్నారు.



## పత్తికొండ డిఎస్పిని కలిసిన టిడిపి నాయకులు ఎల్లార్తి మల్లికార్జున..



డిఎస్పి వెంకటరామయ్యను కలిసిన ఎల్లార్తి మల్లికార్జున..

**ఆలూరు,మేజర్ న్యూస్:** ఆలూరు నియోజకవర్గ సీనియర్ టిడిపి నాయకులు ఎల్లార్తి మల్లికార్జున పత్తికొండ డిఎస్పి వెంకటరామయ్యను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం పత్తికొండలో డిఎస్పి వెంకటరామయ్యను కలిసి వారు నియోజకవర్గంలో శాంతిభద్రతలపై కఠినంగా వ్యవహరించాలని కోరారు.అలాగే కొన్ని రోజుల్లో జరిగే ఎల్లార్తి షేక్షావలి తాత ఉరుసుకు ఆహ్వానించారు.నియోజకవర్గంలో అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని మట్కా,జూదం వంటివాటిని నిర్మూలించాలని కోరారు.కార్యక్రమంలో ఎల్లార్తి గ్రామస్థులు పాల్గొన్నారు.

## వంద రోజుల్లో గృహాలు పూర్తి చేయాలి

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** జిల్లాలో లే అవుట్లలో అసంపూర్తిగా ఉన్న పక్కా గృహాలను వంద రోజుల్లో పూర్తి చేయాలని జిల్లా హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటసుబ్బయ్య తెలిపారు. బుధవారం చాగలమర్రి పట్టణం లోని నారాయణపల్లె రస్తాలోని ప్రభుత్వ లే అవుట్లను పరిశీలించారు.అనంతరం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ మహమ్మద్ దౌలా అధ్యక్షతన హౌసింగ్,ఉపాధి హామి, సచివాలయ ఇంజనీరింగు సహాయకుల తో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బేసుమేంట్లు,రూప్‌లెవెల్ ఉన్న గృహాలను గుర్తించి డిసెంబరు నాటికి పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు.ఆయా శాఖల అధికారులు ఆక్షన్ ప్లాన్ తయారు చేసి పనులు చురుకుగా సాగేలా చూడాలన్నారు.పక్కా గృహాలకు సంబంధించిన 90 రోజుల ఉపాధి పనుల భిల్లులను లబ్ధిదారుల ఖాతాలో వేయించడం జరుగుతుందన్నారు ఉపాధి సిబ్బంది పని దినాలకు సంబంధించిన ప్రణాళిక తయారు చేసి గృహాలు నిర్మించుకునేలా కృషి చేయాలన్నారు.కార్యక్రమంలో హౌసింగ్ ఈఈ హరిగోపాల్ ,హౌసింగ్ డిఈ నాగరాజు,ఏఈ షపివుల్లా,ఏపిఓ నిర్మల,ఉపాధి,హౌసింగ్ సిబ్బంది,సచివాలయాల ఇంజనీరింగ్ సహాయకులు పాల్గొన్నారు.



లే అవుట్లు పరిశీలిస్తున్న జిల్లా హౌసింగ్ పిడి

## రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలి

**– మాజీ మంత్రి మూలింటి మారెప్ప**

**పత్తికొండ టౌన్, మేజర్ న్యూస్ :** ఎస్సీ వర్గీకరణను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని ఎస్సీవర్గీకరణ మాదిగల జన్మహక్కు అని మాజీ మంత్రి మూలింటి మారెప్ప పేర్కొన్నారు. బుధవారం పత్తికొండలో తెలుగుదేశం పార్టీ ఎస్సీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముత్యాల తిరుపాల్ స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ అమలు కావడం వలన మాదిగలతోపాటు 30సంవత్సరాల అలుపెరుగని సుదీర్ఘ పోరాటం చేసిన ఫలితంగానే సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా రాష్ట్రాలకు అధికారం కల్పిస్తూ, తీర్పును ఇవ్వడం జరిగిందన్నారు. ఆర్టికల్ 341జి.ఓను సవరించి దేశవ్యాప్తంగా ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించిందన్నారు. ఇప్పుడైనా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సబ్ ప్లాన్ నిధులను విడుదల చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎస్సీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మూత్యాల తిరుపాల్, నాయకులు సుధాకర్, బైరపోగు శాంతకుమారి, పక్కీరప్ప, ఎల్లప్ప, గుండుబాషా, నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి మారెప్ప

## నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలి




**ఆదోని రూరల్, మేజర్ న్యూస్ :** కనీవిని ఎరుగని రీతిలో నిత్యావసర వస్తువుల ధరలను రోజు రోజుకు ఆకాశాన్ని అంటుతున్నాయని, తక్షణమే సామాన్య ప్రజలు కొనుగోలు చేసే విధంగా చేయాలని, ధరలు స్థిరీకరణ చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అజయ్ బాబు, రైతు సంఘం సీనియర్ నాయకులు లక్ష్మిరెడ్డిలు డిమాండ్ చేశారు. సీపీఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు బుధవారం సీపీఐ పట్టణ కార్యదర్శులు సుదర్శన్, కల్లుబావి రాజు ఆధ్వర్యంలో సీపీఐ నాయకులు ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా అజయ్‌బాబు, లక్ష్మిరెడ్డిలు మాట్లాడుతూ, పేద సామాన్య మధ్య తరగతి ప్రజలు నిత్యావసర వస్తువులను కొనే పరిస్థితిలో లేరని, దినసరి వేతనాన్ని పోలిస్తే ధరల పెరుగుదలతో ఏం పూటకు సరిపోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెట్రోలు, డీజిల్ వంట గ్యాస్ వంటి ఇంధనాలను కూడ అత్యధికంగా ధరలు పెంచి ప్రజలు మోయలేని ధరలను మోపుతున్నారని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై విరుచుకుపడ్డారు. ఇప్పటికైనా ప్రజల యొక్క దినసరి ఆదాయాన్ని దృష్టి ఉంచుకొని పెంచిన నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బికెఎంయు మండల అధ్యక్షులు గంగన్న, మండల సహాయ కార్యదర్శి విజయ్, వీరన్న గౌడ్, ఏఐటీయుసీ పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు వెంకన్న, వైటి భీమేష్, హనుమంతు, ఈరన్న, కిసాన్ సింగ్, రవి, షేక్షావలి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్:** స్థానిక లలితా సుందరేశ్వర స్వామి దేవస్థానం నందు గత పది రోజులుగా శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామి వారి దివ్య ఆశిస్సులతో త్రైత సిద్ధాంతం, ఇందూ జ్ఞానవేదిక సభ్యులు ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు పది రోజులుగా నిర్వహిస్తున్నట్లు పదవ రోజు అనగా బుధవారంనాడు శ్రీకృష్ణ భగవానుని పల్లకి ఉత్సవ ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టీడీపీ యువ నాయకులు కాట్రెడ్డి మల్లికార్జున రెడ్డి హాజరై శ్రీ కృష్ణ పల్లకిని మోయడం జరిగింది. అనంతరం కాట్రెడ్డి మాట్లాడుతూ త్రైత సిద్ధాంతం వారి ఆధ్వర్యంలో పదిరోజులపాటు శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవములు జరగడం చాలా సంతోషంగా ఉందని స్వామి వారు మన సంప్రదాయాల ప్రకారం ఈ పండుగ చేయడం చాలా ఆనందంగా ఉందని ఇలా ప్రతి సంవత్సరం కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. అనంతరం త్రైత సిద్ధాంత సభ్యులు మాట్లాడుతూ భగవంతుడైన శ్రీకృష్ణుడు జ్ఞానమునకు అజ్ఞానమునకు సందిలాంటి వాడు అని అజ్ఞానము నుండి జ్ఞానమునకు పోవుటకు కేంద్రము లాంటి వాడు అని తెలిసిన జ్ఞానులు పూర్వకం శ్రీ కృష్ణ జన్మాష్టమి ఉత్సవములు పదకొండు రోజులు పండుగగా జరిగేదని నేడు కాలం గడుచుకొలది ఒక్కరోజుపండుగగా మారినదని స్వామి వారి ఆధ్వర్యంలో తిరిగి పూర్వవైభవం వచ్చేలా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొలిమిగుండ్ల టీడీపీ నాయకులు అందె రాము, చిన్నపురెడ్డి, త్రైత సిద్ధాంత సభ్యులు సంజీవబాబు, హరికృష్ణ, అందె అశోక్, నవీన్ కుమార్, శ్రేష్టి, ఉపేంద్ర, అనిల్ , కుమార్, రాముడు, పేరుసోముల సురేష్, రామాపురం మద్దిలేటి, ఇందూ జ్ఞానవేదిక ప్రభోధా సేవా సమితి సభ్యులు మరియు భ క్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గణేష్ మండపాలకు పోలీసుల అనుమతి తప్పనిసరి-ఎస్ఐ.తిమ్మా రెడ్డి

**సి.బెలగల్ మేజర్ న్యూస్ :** వినాయక చవితి ఉత్సవాలు సందర్భంగా జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు సి. బెలగల్ మండల ఎస్ఐ తిమ్మారెడ్డి బుధవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఇందుమూలంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు వినా యక విగ్రహాల మండపాలను ఏర్పాటు చేయుటకు ముందుగా అం దుకు సంబంధించిన కమిటీ పెద్దలు స్థానిక ఎస్ఐ ద్వారా అనుమ తి తీసుకోవాలని విగ్రహ ఏర్పాటు అనంతరం విగ్రహ మండపంపై కమిటీ పెద్దలు నిరంతరం పర్యవేక్షణలో వుండాలనీ మండపానికి విద్యుత్ అధికారుల ద్వారానే విద్యుత్ సరఫరా తీసుకోవాలనీ, వాహనదారులకు ఇబ్బంది లేకుండా రోడ్డు యందు మండపాలకు అనుమతి లేదు,డిజే సౌండ్‌కు అనుమతి లేదు విగ్రహాలకు మూడు రోజులు మాత్రమే అనుమతి వుందన్నారు. మూడవ రోజు సాయం త్రం నాలుగు గంటల సమయం నుండి సాయత్రం ఏడు గంటల సమయంలోపుగణేష్నిమ్మజనంపూర్తిచేయాలనినిమ్మజన ఊరేగింపు సమయంలో ఘర్షణలకు తావులేకుండా ఎవరైనా అల్లర్లు సృష్టిస్తే అటువంటి వారిపై చట్టపరమైనచర్యలు తీసుకొంటామని తెలిపారు.

## వరద బాధితులకు నిత్యావసర వస్తువుల కిట్లు అందజేస్తాం

– టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి



మాట్లాడుతున్న పాలకుర్తి తిక్కారెడ్డి

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** విజయవాడ వరద బాధితులకు జిల్లా నుంచి రెండు, మూడురోజుల్లో నిత్యావసర వస్తువుల కిట్లు అందజేస్తామని తెలుగదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి వెల్లడించారు. బుధవారం నగరంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. గత వైసీపీ పాలన కారణంగా విజయవాడను వరదలు ముంచెత్తాయన్నారు. సీఎం చంద్రబాబు వెంటనే స్పందించి అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడంతో చాలా వరకు నష్టం తగ్గిందన్నారు. ప్రతి నియోజకవర్గం నుంచి 1000వరకు కిట్లను అందజేసేందుకు కృషి చేస్తామన్నారు. టీడీపీ ప్రభుత్వం వరద బాధితులను అన్ని విధాల ఆదుకుంటుందన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఆకెపోగు ప్రభాకర్, నాగేశ్వరరావుయాదవ్, ముంతాజ్, సత్రం రామక్రిష్ణుడు, నవీన్, సంజీవలక్ష్మి, రవికుమార్, హనుమంతరావుచౌదరి పాల్గొన్నారు.

# ఘనంగా ఫిరోజ్ జన్మదిన వేడుకలు



ఫిరోజ్ జన్మదిన వేడుకలలో శుభాకాంక్షలు తెలుపుతున్న అభిమానులు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాలలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అభిమానులు, కార్యకర్తల మధ్య కేక్‌కట్ చేశారు. ఈసందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ ప్రజల అభిమానాన్ని నేనెప్పటికి మరిచిపోలేనని నాపైన ఎనలేని అభిమానంతో నాకు సోషల్‌మీడియా ద్వారా ఫోన్ ద్వారా నేరుగా పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారన్నారు. నంద్యలలో అన్నదాన కార్యక్రమాలు పుస్తకాలు, దుప్పట్లు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని మీ అందరి ఆప్యాయత అనురాగాలు నాపై ఇలాగే ఉంచాలన్నారు. ఈసందర్భంగా ఎన్‌టీఆర్ షాదిఖానాలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 38వ వార్డు వైయస్సార్ నగర్ టీడీపీ ఇన్‌చార్జి తాటికొండ బుగ్గరాముడు ఆధ్వర్యంలో యువకులు రక్తదానం చేశారు. ఈకార్యక్రమంలో బుగ్గరాముడు మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల ఒక నిండు ప్రాణాన్ని కాపాడిన వారమవుతామన్నారు. ఆరోగ్య సమస్యలు రాకుండా కాపాడుకోవచ్చన్నారు. ఇప్పటికి 16సార్లు రక్తదానం చేసిన వేణుగోపాల్‌ను ఆయన అభినందించారు.

## ఇసుక విధానంపై లారీ యజమానులు, డ్రైవర్లతో సమీక్ష

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** వినియోగదారులకు ఉచిత విధానం ద్వారా అందించడానికి లారీ ట్రాన్స్‌పోర్టు యజమానులు, డ్రైవర్లతో సమీక్ష నిర్వహించారు. ఈసమీక్షలో భూగర్భ గనుల శాఖ అధికారి రామచంద్రారెడ్డి, జిల్లా రవాణాశాఖ అధికారి శివారెడ్డిలు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉచిత ఇసుక సరఫరా విధానం గురించి వివరిస్తూ ఇసుకను వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అందిస్తూ మీ వాహనములకు మైన్స్ పోర్టల్‌లో నమోదు చేసుకుని జిపిఎస్‌ను అమర్చుకోవాలని తెలిపారు. వినియోగదారుల నుంచి లేక ప్రభుత్వం నుంచి తీసుకోవడానికి ఐచ్ఛిక కలదు అని ఇసుక వాహనదారులు ఉచిత ఇసుక వాహనం అనే ఒక బ్యానర్‌ను వాహనమునకు ముందు భాగమున ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇసుక రవాణా సమయంలో టార్పాలిన్ ఖచ్చితంగా కట్టుకోవాలని, ఉచిత ఇసుక విధానమును దిగ్విజయంగా విజయవంతం చేయాలని కోరారు.



లారీ డ్రైవర్లు, ట్రాన్స్‌పోర్టు యజమానులతో మాట్లాడుతున్న అధికారులు

## ఎన్ఎండి. ఫిరోజ్ పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేసిన యువకులు



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** టిడిపి నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎం డి ఫిరోజ్ పుట్టినరోజు సందర్భంగా నంద్యాల బ్లడ్ బ్యాంక్ ఆద్వర్యంలో ఎన్ టి ఆర్ షాధిఖాన లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం లో 38వ వార్డు వైస్సార్ నగర్ టీడీపీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు ఆధ్వర్యంలో యువకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో బుగ్గరాముడు మాట్లాడుతూ రక్తదానం ప్రాణ దానం తో సమానమని అన్నారు. రక్తదానం చేయడం వలన చాలా వరకు అనారోగ్య సమస్యలు రాకుండ కాపాడు కోవచ్చు అని, రక్తదానం చేయడం ఆరోగ్యానికి చాలా మంచింది అని అన్నారు. 16 సార్లు రక్తదానం చేసిన వేణు గోపాల్ ని ఆయన అభినందించారు.

## 6న జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** ఈ నెల 6న ఉమ్మడి కర్నూలు జిల్లాల జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి సుబ్బరత్నాలు బుధవారం తెలిపారు. అండర్ 14, 16, 18, 20, 23విభాగాల్లో బాలబాలికలకు ఈ పోటీలు ఉంటాయన్నా రు. నగరంలోని ఔట్‌డోర్ స్టేడియంలో ఈ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అథ్లెటిక్స్‌లో పాల్గొనదలచిన వారు తమ జనన ధృవీకరణ పత్రాలను తీసుకరావాలన్నారు. మరిన్ని వివరాల కోసం 8919409232, 9493323964, 9866494372 నెంబర్లను సంప్రదించాలన్నారు.

## మొదటిసారిగా విద్యుత్‌స్మార్ట్ మీటర్లు ఏర్పాటు

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్:** కర్నూలులో మొట్టమొదటిసారిగా ఆంధ్రప్రదేశ్ సదరన్ పవర్ విద్యుత్‌పంపిణీ సంస్థ ప్రతి ఇంటికి విద్యుత్ స్మార్ట్‌మీటర్లను ఏర్పాటు చేస్తుందని ఎస్ఈ ఉమాపతి తెలిపారు. సంతోష్‌నగర్ సెక్షన్ పరిధిలోని లేబర్ కాలనీ దగ్గర ఉన్న ఉర్దూ పాఠశాల సమీపంలో తొలిసారిగా విద్యుత్ స్మార్ట్‌మీటర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్మార్ట్ మీటర్ వల్ల ప్రతి వినియోగదారుని సెల్‌ఫోన్‌కు విద్యుత్‌ఎంత వాడుతున్నారో మెసేజ్ ద్వారా తెలుస్తుందన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడిగా బషీర్ అహ్మద్

**అవుకుమేజర్,న్యూస్:** అవుకు మండలంలోని ఆదర్శపాఠశాల (ఎపీ మోడల్ స్కూల్) యందు పి.జి.టి ఇంగ్లీషు ఉపాధ్యాయుడిగా పనిచేయుచున్న ఎస్. బషీర్ అహ్మద్ జిల్లా ఉత్తమ ఉపాధ్యా యుడిగా ఎంపిక అయ్యారని ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలైన ఎస్. హెమియా తెలపడం జరిగింది. ఈ అవార్డును ఉపాధ్యాయ దినోత్సవంను పురస్కరించుకొని సెప్టెంబర్ 05వ తేదీన జిల్లా కలెక్టర్ గారి చేతులమీదుగా అందుకోనున్నారు. ఈ సందర్భంగా సహచర ఉపాధ్యాయునీ ఉపాధ్యాయ బృందం మరియు అధ్యాపకేతర బృందం శుభాకాంక్షలు తెలిపారు.

## పత్తిలో మొగ్గలురాలటం కాయలకుళ్లు పట్ల నివారణ చర్యలు అవసరం



పత్తి పంటలో కుళ్లిపోతున్న పత్తి కాయలు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు పత్తి పంటలో మొగ్గ, పూత, పిందే రాలటం జరుగుతుందని ఏడీఏ మహుమ్మద్ ఖాద్రీ తెలిపారు. ఆయన మాట్లాడుతూ వీటి నివారణ కోసం పోటాషియం నైట్రేట్ 5గ్రాములు ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. తరువాత పోనోఫిక్స్ 1 మిల్లీలీటర్ ను ఐదు లీటర్ల నీటిలో కలుపుకొని పిచికారి చేసుకోవాలని తెలిపారు. అలాగే కాయలపై మచ్చ లు ఏర్పడి పెద్దవిగా మారి కాయలు కుళ్లి పోయే అవకాశం ఉందన్నారు. కాయల కుళ్లు నివారణకు కాపర్‌అక్సిక్లోరైడ్ 3 గ్రాములు స్ట్రెప్టోసైక్లిన్0.1 గ్రాములు ఒక లీటర్ నీటిలో కులుపుకొని పిచికారి చేసుకోవాలన్నారు. యాజమాన్య పద్దతులు పాటిస్తే నివారణ తగ్గుతుందన్నారు. రైతులు ఈ సూచనలను పాటించాలన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుల జాబితాలో మండలానికి దక్కని చోటు

**సి.బెలగల్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ ఏటా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాద్యాయ వృత్తిలో ఉత్తమ సేవలు అందించినందుకుగాను ఎంపీక చేస్తారు.కానీ 2024 సంబంధించిన ఉత్తమ ఉపాధ్యాయుల జాబితాలో మండలానికి సంబంధించి ఏ ఒక్క ఉపాద్యాయనీ ఉపాద్యాయులు ఎంపిక కాలేదు ఇది కొంత బాదకరం ఇందుకు విద్యారుల లో కొరవడిన చదువులు తగ్గిన పదవ తరగతి పర్సంటేజే ఉదాహరణ,ముందు ముందు రోజులోనైన మండలంలో పనిచేయుచున్నా ఉపాద్యాయులు వారి వృత్తిలో ఉత్తమ సేవలు అందించి విద్యార్థిని విద్యార్థులకు విలువలతో కూడిన బోధన అందించి ఉత్తమ విద్యార్థులు గా తీర్చి దిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల పై వుందన్నది జగమెరిగిన సత్యం అందుకు విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయాలనీ పలువురు అభిప్రాయ పడ్డారు.

## ప్రజలకు అందుబాటులో ఉండాలి



**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు సేవలందించాలని నగర పాలక సంస్థ కార్యాలయ మేనేజర్ చిన్నరాము డు అన్నారు. బుధవారం 125, 126, 130వ సచివా లయాలను మేనేజర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఆయా సచివాలయా ల్లో హాజరు, మూమెంట్ దస్త్రాలను పరి శీలించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా ఉండకూడదన్నారు. ప్రజల పట్ల బాధ్యతయుతంగా వ్యవహరించాలని సూచించారు.

# గంజాయి అమ్ముతున్న ఐదుమంది అరెస్ట్

**నంద్యాల క్రైం, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలో గంజాయి అమ్ముతున్న ఐదు మందిని జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు డిఎస్పీ యుగంధర్ బాబు ఆధ్వర్యంలో ఐదుమందిని మంగళవారం అరెస్ట్ చేశారు. నంద్యాల పట్టణంలోని హరిజనవాడ వద్ద నలుగురిని, రైల్వేస్టేషన్ సమీపంలో ఒకరిని సీఐలు సుధాకర్‌రెడ్డి, సూర్యమౌళి, సురేష్‌కుమార్‌లు సిబ్బందితో దాడి చేసి అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి సుమారు ఆరున్నర కేజీల గంజాయితోపాటు మూడు మోటారు సైకిళ్ళను స్వాధీనం చేసుకున్నారు. నిందితులు ఇతర ప్రాంతాల నుంచి కొనుగోలు చేసి చిన్న చిన్న ప్యాకేట్లుగా చేసి సాధువులకు, గంజాయికి అలవాటు పడిన వారికి అమ్ముతుండగా పోలీసులు దాడి చేసి అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలైన గంజాయి, నాటు సారా, పేకాట అడటం లాంటి నేరాలకు పాల్పడితే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

# విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారిగా చౌడేశ్వరి



**కర్నూల్ క్రైమ్ మెజర్ న్యూస్ :** కర్నూల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ప్రాంతీయ అధికారిగా చౌడేశ్వరిని రాష్ట్ర ప్రభుత్వం నియమించినట్లు బుధవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈమె గతంలో గుంతకల్ రైల్వే డిపార్ట్మెంట్లో ఎస్పీగా పనిచేశారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న సాధారణ బదిలీలలో భాగంగా చౌడేవ్వరీని కర్నూలు జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ప్రాంతీయ అధికారిగా బదిలీ చేశారు.గత కొంత కాలంగా కర్నూల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ప్రాంతీయ అధికారి స్థానం ఖాళీగా ఉండండతో ప్రభుత్వం ఈమెను నియమించినట్లు సమాచారం.

### ఆదోని డివిజన్ 3వ సబ్ కలెక్టర్‌గా

# మౌర్య భరద్వాజ్ బాధ్యతలు



సబ్ కలెక్టర్‌ను ఆశీర్వాదిస్తున్న దృశ్యం

**ఆదోని, మేజర్‌న్యూస్ :** ఆదోని డివిజన్ మూడవ సబ్ కలెక్టర్‌గా మౌర్య భరద్వాజ్ బుధవారం సబ్ కలెక్టర్ చాంబర్‌లో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, యుపిఎస్సీ 2022బ్యాచ్ ట్రైనింగ్ సంవత్సరం పాటు మసూరిలో పూర్తి చేసుకొని అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్‌గా కడపలో నిర్వహించి మొదటి పోస్టింగ్‌గా ఆదోని డివిజన్ సబ్ కలెక్టర్ నియామకం అవడం సంతోషమన్నారు. ముఖ్యంగా ఆదోని డివిజన్ నిరక్షరాస్యత, వలసలు, సాగు, త్రాగునీటి సమస్యలను నివారించడానికి కృషి చేసి ప్రభుత్వం సూచించిన సూచికలలో ప్రణాళికలను అమలుచేసి ఆదోని డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అనంతరం డివిజన్లోని తహాశీల్దార్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రెవిన్యూ సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. రాబోయే రోజుల్లో రెవిన్యూ సదస్సులు, వందరోజుల ప్రణాళికలను ఏటువంటి తప్పులు లేకుండా పకడ్బందీగా చేపట్టాలని తహాశీల్దార్లకు ఆదేశించారు. అంతకుముందు సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని ప్రతి సెక్షన్‌ను పరిశీలించారు.

# ఎల్లేల్సీకాలువలో పడిన ఎద్దుల బండి..

**- నీటిపాలైన 25 బస్తాల ఎరువులు**

**-ఎల్లేల్సీ కాలువలో పడిన 2 ఎద్దులు,బండిని వెలికి తీసిన గ్రామస్తులు**

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పరిధిలోని మేకడోనా గ్రామానికి చెందిన చాకలి హుస్సేన్ అనే రైతు బుధవారం ఉదయం తనకున్న ఎద్దులబండి మీద 25 ఎరువు మందు సంచులను బండిపై వేసుకొని తన పంట పొలంలో ఎరువులను చల్లడానికి బయలు దేరాడు. అయితే ఎద్దులబండిని గ్రామానికి సమీపంలో ఉన్న తుంగభద్ర దిగువ కాలువ పై ఎద్దుల బండిని తోలుకొని తన చేనుకు వెళ్లుతున్న సమయంలో ఎద్దులు ఎరువుల బండితో సహ కాలువలోకి లాక్కెళ్ళడంతో ఎద్దులతో పాటు ఎరువు మందులు సహ నీటిలో మునిగి పోయాయి అప్రమత్తం అయిన చాకలి హుస్సేన్ గట్టిగా కేకలు వేయడంతో చుట్టుపక్కల ఉన్న వారు కొందరు యువకులు కాలువలో ఉన్న ఎద్దులను రక్షించారు. అలాగే కాలువలో పడిన ఎద్దులబండిని బయటకు తీయగలిగారు. 25మందు సంచులను కూడా బయటకు తీయడంతో యాజమాని ఊపిరి పీల్చుకున్నాడు.



# ఉద్యోగులు అంకిత భావంతో పని చేయాలి – మంత్రి ఫరూక్




మాట్లాడుతున్న మంత్రి ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** ఉద్యోగులు అంకిత భావంతో పని చేయాలని రాష్ట్ర న్యాయ, మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. నంద్యాల జిల్లా కొత్తగా ఏర్పడిందని ప్రతి ఒక్క అధికారి నిబద్ధతతో పని చేయాలని కోరారు. గతం జోలికి వెళ్ళనని, ఇప్పటి నుంచి అధికారులు నిష్పక్షపాతంగా పని చేయాలన్నారు. నంద్యాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నానన్నారు. కొత్త జిల్లా కావడంతో జిల్లా అధికారులు కార్యాలయాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రస్తుతం కలెక్టర్ కార్యాలయం ప్రజలకు దూరంగా ఉందని, టెక్కె మార్కెట్ యార్డులో ఏర్పాటు చేస్తే ఎలా ఉంటుందన్న దానిపై చర్చిస్తున్నామన్నారు. నంద్యాల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల అధ్యక్షులు ప్రభాకర్ అధ్యక్షతన బుధవారం సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి ఫరూక్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు పని చేయాల్సి ఉందన్నారు. గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు సర్వ సభ్య సమావేశంలో ప్రస్థావించిన సమస్యలపై తక్షణ స్పందన ఉండాలన్నారు. ఆర్థిక పరమైన కొన్ని సమస్యలను నిర్దిష్టమైన నివేదికల ద్వారా అందజేయడంతో వాటిపై ప్రభుత్వం నిశిత పరిశీలన చేసి అందు కోసం పరిష్కారం దిశగా పని చేస్తుందన్నారు. నంద్యాల జిల్లా నూతనంగా ఏర్పడిందే కానీ ఇందుకు అవసరమైన వసతులు, వనరులు సమకూర్చడానికి కొంత సమయం పడుతుందన్నారు. ప్రజా పాలనకు ఎలాంటి విఘాతం లేకుండా పని చేయడానికి ప్రతి ఉద్యోగి అంకిత భావంతో పని చేయాలని సూచించారు. సీఎం చంద్రబాబు జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేశారన్నారు. నంద్యాల పట్టణంలో ని పలు విద్యార్థి వస తి గృహాల్లో ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం భోజన సదుపాయా లు కల్పించడం లేదన్న విషయం కలెక్టర్ నియమించిన కమిటి ద్వారా తమ దృష్టికి వచ్చిందని, వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు.



రికార్డులను పరిశీలిస్తున్న మంత్రి ఫరూక్

**మంత్రి దృష్టికి పలు సమస్యలు :** చాపిరేవుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రహారీ గోడ వద్ద విద్యుత్ తీగెలు ప్రమాదకరంగా ఉన్నప్పటికి అధికారులు స్పందించడం లేదని, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని చాపిరేవుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు సహలాం మంత్రిని కోరారు. పశు వైద్యాధికారి మాట్లాడుతూ పశు వైద్యశాలలు కొన్ని శిథిలావస్థకు చేరాయని మరమ్మత్తులు చేయించాలని మంత్రి దృష్టికి తెచ్చారు. ఎంపీడీవో సుగుణ శ్రీ మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల్లో స్మశాన వాటికలకు, చెత్త సేకరణ నిల్వ కేంద్రాలకు స్థలాలు కేటాయించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మల్లిఖార్జున రెడ్డి, మండల ఉపాధ్యక్షులు రంగారావు, తహశీల్దార్ ప్రియదర్శిని, డిఎల్‌డిఓ మురళి కళ్యాణి, ఎంఇఓ బ్రహ్మం నాయక్, పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనోత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

**– జిల్లా రెవెన్యూ అధికారి పద్మజ**




కమిటీ సభ్యులతో సమీక్షిస్తున్న డీఆర్వో పద్మజ

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** వినాయక నిమజ్జనోత్సవాలను ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి యుత వాతావరణంలో నిర్వహించుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి పద్మజ గణేష్ మహోత్సవ కేంద్ర సమితి కమిటీ సభ్యులకు సూచించారు బుధ వారం కలెక్టరేట్‌లోని సెంటినరీ హాలులో వినాయక నిమజ్జన మహో త్సవ ఏర్పాట్లపై సంబంధిత అధికారులు ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్డీవో మల్లికార్జునరెడ్డి, నంద్యాల డిఎస్పీ యుగంధర్‌బాబు, ఆళ్ళగడ్డ డిఎస్పీ రవికుమార్, కేంద్ర గణేష్ మహోత్సవ కమిటీ సభ్యులు రామకృష్ణారెడ్డి, విజయ్‌కుమార్, చలంబాబు, సుధాకర్, నాగేంద్ర, శంకర్, పుల్లయ్య, సత్యం, కృష్ణమాచారి, చంద్రమౌళీశ్వర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి పద్మజ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ రాజకుమారి ఆదేశాల మేరకు ఈనెల 11వ తేదీన చిన్న చెరువుకట్ట వద్ద ఉన్న వినాయక నిమజ్జన ఏర్పాట్లకు సంబంధించిన పనులు జరుగుతున్నాయన్నారు. కమిటీ సభ్యులు సూచించిన అంశాలను కూడా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లి ఆ మేర ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఉత్సవ కమిటీ సభ్యులు గణేష్ మండపాల విద్యుత్ కనెక్షన్లకు రూ.1100 చెల్లిస్తామని, పారిశుధ్యం తాగునీటి వసతి, బారీకేడ్ల ఏర్పాట్లు, గత ఈతగాళ్లు, బోట్లు లైటింగ్ తదితర అంశాలన్నింటిని మొదటి కో ఆర్డినేషన్ సమావేశంలో జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులకు ఆదేశాలు ఇచ్చారన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలోని అగ్నిమాపక యంత్రాలన్నీ విజయవాడకు తరలించడం జరిగిందని గణేష్ మండపాలలో ఊదిబత్తీలు, దీపారాధన, హారతి, విద్యుత్ దీపాలు వల్ల అగ్ని ప్రమాదాలు సంభవించకుండా ప్రతి మండపంలో రెండు బకెట్ల ఇసుక, ఒక డ్రమ్ము వాటర్, బెడ్‌షీట్ తప్పనిసరిగా ఉంచుకుని విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ పోలీస్ బందోబస్తుతో నిమజ్జన ఏర్పాట్లకు ప్రణాళిక రూపొందించామని ఉత్సవ కమిటీ సభ్యులందరూ అధికారులకు, పోలీసులకు సహకరించాలని కోరారు. 11వ తేదీ పారిశుధ్య చర్యలతో పాటు గుర్తించిన నాలుగు ప్రదేశాల్లో తాగునీటి సదుపాయం, చెరువుకట్టపై రెండు మొబైల్ టాయిలెట్లు, లైటింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను ఆదేశించారు. నంద్యాల ఆర్డీవో మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ మారిన కాలమాన పరిస్థితులను బట్టి ప్రభుత్వ ఆదేశాల మేరకు గణేష్ నిమజ్జన మహోత్సవాలను ప్రశాంతంగా జరిగేందుకు కమిటీ సభ్యులు సహకరించి విజయవంతం చేయాలన్నారు. ఈసమావేశంలో అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



సమీక్షకు హాజరైన శ్రీగణేష్ మహోత్సవ కేంద్ర సమితి కమిటీ సభ్యులు

# ఆహా..రుద్రా..వీరభద్రా..

**★ హొళగుందలో వీరభద్రేశ్వరస్వామి ముగింపు వేడుకలు**

**★ ఆకట్టుకున్న వీరకాశయ్య ప్రదర్శన**

**హొళగుంద,మేజర్‌న్యూస్ః** శ్రావణమాసంలో భాగంగా స్థానిక వీరభద్రేశ్వరస్వామి దేవాలయంలో నెల రోజుల పాటు స్వామి వారికి భక్తులు నిత్యా రుద్రాభిషేక పూజలను చెయించారు.బుధవారం ముగింపు సందర్భంగా వీరభద్రేశ్వరస్వామి వేడుకలు ఘనంగా జరిగాయి.స్థానిక బస్టాండ్ వద్ద ఉన్న పెద్దబావి వద్ద గంగి పూజను నిర్వహించారు.భక్తులు కుంభోత్సవాన్ని నిర్వహించారు.ఊరేగింపులో కర్ణాటక ప్రాంతం తెక్కలకోటకు చెంది వీరకాశయ్యస్వామి చేసిన ప్రదర్శనలో ఆహా..రుద్రా..వీరభద్రా అంటూ దేవుని పేరిట ఖడ్గం చెప్పడం,భక్తులకు దవడలకు శస్త్రాలను గుచ్చడం లాంటి దృశ్యాలు చూస్తే ఒళ్ళు గగుర్పాటు కలిగించాయి.నృత్యా ప్రదర్శనలు ఎంతో గాను ఆకట్టుకున్నాయి.దేవాలయంలో ఆలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేకంగా పూజలు,ఆలంకరణ విశేషంగా చేశారు.భక్తులు అధిక సంఖ్యలో హజరైయ్యారు.వచ్చిన భక్తులకు అర్చకులు తీర్థప్రసాదాలు అందించారు.భక్తులకు అన్నాప్రసాదం ఏర్పాటు చేశారు.



కుంభోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం